ప్రజాశక్తి

Vol. 1, no. 266

(Sep. 1, 1946)

బెజవాడ, 1946

Record no. 683

Prajāśakti

Vol. 1, no. 266

(Sept. 1, 1946)

Bejavāḍa, 1946

Record no. 683

Regd. No 4486 16 పేజీలు 3 అణాలు

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 1] బెజవాడ 1—9—46 ఆదివారం [సంచిక 266

ఎస్. ఐ. రైల్వేలో 40 వేలమంది సమ్మె

రైళ్లలో ప్రయాణీకులులేరు!

గూడ్సుబండ్లలో సామాన్లులేవు!

[మా విలేఖరి]

మద్రాసు, అగస్టు 30

ఎస్. ఐ. రైల్వేలో పనిజేస్తున్న 48 వేల మందిలో 40 వేలకు పైగా సమ్మెలో చేరారు. అక్కడక్కడ ఒకటి, అరా తప్ప. ఇంచుమించు స్టేషన్లన్నీ మూయబడ్డాయి. ట్రిచీ జంక్షన్‌లో కాంగ్రెసు సోషలిస్టులు, కమ్యూనిస్టులు, ద్రవిడ సంఘాలవారంతా సమ్మెలో చేరారు. రైల్వే ఏజంట్ల ప్రకటనలకు మోసపోవద్దనీ, త్వరలో సమ్మెను విరమించవద్దనీ, కాంగ్రెసు సోషలిస్టులు ప్రజానీకానికి ఒక రాయబారం పంపారు కూడా. గుమస్తాలనీ, ప్యాసింజరు బళ్ళనీ, నడపడానికి అధికారులు చేస్తూన్న ప్రయత్నాలన్నీ నవ్వులాటగా పరిణమిస్తున్నాయి. సరుకులు ఎక్కించేటందుకు, దింపేటందుకు, కూలీలు లేక పోవటంచేత, నిత్యం వేయబడిన ఖాళీ వాగన్లు తీసుకు పోతున్నారు. ట్రిచీ నుంచి నిన్న తంజావూరు వచ్చిన ప్యాసింజరుబండి ఖాళీగా వచ్చింది. తపాలా కూడా సరిగ్గా రావడంలేదు. కేవలం పోలీసుల్ని కూర్చోబెట్టి రైల్వే అధికారులు బళ్ళు ఒకటో రెండో తిప్పుతున్నారు. ఈ ఒకటి రెండింటిలోనూ కూడా డ్రైవర్లూ, గార్డులూ టొగ్గు వెయ్యడం దగ్గరనుంచి అన్ని పనులు చేసుకోవలని వస్తూంది. కాని, ఇది ఎంతోకాలం సాగదు. బళ్ళను ఎప్పుడూ శుభ్రపరచి, మరమ్మతు చేయాలి. గ్యాంగు కూలీలు ఎప్పుడూ ఫిష్‌ప్లేట్లు వదులయి పోకుండా చూచుకుంటూ వుండాలి. ఇవి జరగకుంటే, బళ్లు నడవటం అసంభవం. కాంగ్రెస్‌మంత్రుల కేంద్రా, మన జాతీయవాద పత్రికల మీదా జనరల్ మానేజరు ఆశపెట్టుకు కూర్చున్నాడే గాని, ఇవన్నీ అతనికి తెలుసు.

అన్నిచోట్లా కార్మికులపై పోలీసుల్ని విచ్చలవిడిగా వదిలిపెట్టారు. ట్రిచీలో లాఠీ ఛార్జి జరిగింది. ఆ ప్రదేశంలో వున్న 300 మంది పౌరులపై కూడా పోలీసులు లాఠీఛార్జి చేశారు. 15 గురికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. కాంగ్రెసు మంత్రుల కార్మిక వ్యతిరేకత పోలీసు రాజ్య స్థాపనకి తోడ్పడుతూంది. జాతీయ దినపత్రికలు మనుకునేవి ప్రజా వ్యతిరేక ధోరణితో సమ్మెను నిందిస్తూ జనరల్ మానేజరు ప్రకటనల్ని పెద్దగా ప్రచురిస్తూ ప్రజల్ని మోసగిస్తూన్నాయి.

కలకత్తా కొట్లాటల బాధ్యత బెంగాలు ప్రభుత్వానిది

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ తీర్మానం

న్యూఢిల్లీ, అగస్టు 31

"బెంగాలు ప్రభుత్వం శాంతిని కాపాడలేకపోయింది. ప్రబల ప్రాణాలకీ, ఆస్తులకీ రక్షణ ఇవ్వలేకపోయింది" అని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ కలకత్తా అల్లర్లపై అభిప్రాయం వెలిబుచ్చింది. "దీనిని విచారించడానికై ప్రజల విశ్వాసాన్ని పొందిన నిష్పాక్షిక విచారణ సంఘాన్ని నియమించాల"ని తీర్మానించింది.

"ఈ కలహాలలో గాయపరచినది మానవుల దేహాలనేకాదు. వారి ఆత్మలూ, ఆత్మ గౌరవమూకూడా గాయపరచబడినాయి. ఇది మానేటప్పటికి చాలాకాలం పడుతుంది. వీటన్నింటినీ మరిచిపోయి. క్షమించవలసిందని ప్రజల్ని కోరుతున్నాము. వేరు వేరు మతాలవారి మధ్య సదభిప్రాయం, స్నేహము ఏర్పరచుకుందుకై యీ ప్రజలు అనుభవాన్ని ఉపయోగించుకోవలసిందని కోరుతున్నాము. బెదిరింపుల వలన, దౌర్జన్యపద్ధతుల వలన మత సమస్య తీరదనీ, పరస్పర సహనం, స్నేహపూర్వకమైన చర్చలు మాత్రమే మత సమస్యను పరిష్కరించగలవనీ వర్కింగ్ కమిటీ అభిప్రాయపడుతూంది. అవసరమైతే, ఉభయులకీ అంగీకారంఅయిన మధ్యవర్తి తీర్పుకి పెట్టవచ్చు.

"ఏ మతానికి చెందినా, ఏ పార్టీకి చెందినా ఆనూయకులయిన పీడిత ప్రజల యెడ వర్కింగ్ కమిటీ సానుభూతి చూపుతూంది. పరిస్థితుల్ని ధైర్యంతోను, సహనంతోను, యుక్తియుక్తంగానూ ఎదుర్కోవలసిందని కోరుతూంది.

తీర్మానం పూర్తిపాఠం రేపు పత్రికలో వస్తుంది.

మిగతా 2 ముస్లిం సభ్యులను వర్కింగు కమిటీ ఎన్నుకోలేదు. విలేఖరులు అడగ్గా ఇంకొక వారంవరకు మిగత ఇద్దరి పేర్లు ప్రకటించడంలేదని నెహ్రూ చెప్పాడు. పలుకుబడినేకాక శక్తిసామర్థ్యాలను గూడ పరిశీలిస్తున్నారని తెలుస్తున్నది.

ఇంతవరకు శాంతిభద్రతల రక్షణరాష్ట్ర ప్రభుత్వాలచేతిలోనే ఉన్నది. కాని కలకత్తా సంఘటనలను బట్టిచూస్తే, కేంద్రప్రభుత్వం కొంత కల్పించుకోవలని వస్తుందన్న ధోరణిని కాంగ్రెసు నాయకులు కనబరుస్తున్నారు. కొత్తతాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింతర్వాత ఈదృష్టితో వ్యవహరిస్తుంది.

కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక అఖిలభారత కాంగ్రెస్‌దే

కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నికను సెప్టెంబర్ 23న జరిగే అఖిలభారత కాంగ్రెస్ సమావేశానికి వదిలారు. నెహ్రూయే అధ్యక్షుడుగాను, ప్రభుత్వసభ్యుడుగాను ఉండవచ్చునని కొందరుభావం. మార్చవలసివస్తే ఆజాదో కృపాలనీయో అధ్యక్షులకు వస్తారు.

కాంగ్రెసు మహాసభ మీరట్‌లో

కాంగ్రెసు మహాసభ నవంబరు ఆఖరు వారంలో జరుగుతుంది. మీరట్‌లో జరపాలనుకున్నట్టు రూఢిగా తెలుస్తున్నది.

మిత్రరాజ్య సమితికి ప్రతినిధులు

తాత్కాలిక ప్రభుత్వం వస్తూనే, మిత్రరాజ్య సమితికి ప్రతినిధులను పంపవలని వస్తుంది. సెప్టెంబరు 23వ తేదీన దక్షిణాఫ్రికా భారత సమస్య మిత్రరాజ్య సమితి చర్చిస్తుంది. సర్. సి. పి. అయ్యర్, విజయలక్ష్మి, కుంజ్రూలలో ఎవరినైనా పంపుతారట. లీగు అధికార కమిటీలతో సహకరించలేదు, గనుక సర్ రజాఅలీ పోలేడు.

వాలంటీర్ మహాసభ

రాష్ట్ర కాంగ్రెసు కమిటీల వాలంటీరుదళ ప్రతినిధుల మహాసభ ఢిల్లీలో సెప్టెంబరు 25, 26 తేదీలలో జరుగుతుంది.

కమ్యూనిస్టులపై హత్యా ప్రయత్నం

మద్రాసు కాంగ్రెసువాదుల రాక్షసత్వం

(మావిలేఖరి)

మద్రాసు, అగస్టు 30

18 రోజులుగా మద్రాసు కార్పొరేషన్ కార్మికులు సమ్మె చేస్తున్నారు. సమ్మెదారుల పట్టుదల సడలడంలేదు. కాంగ్రెసువాదులు సమ్మెను భగ్నంచేయడానికి దొంగ కూలీలుచేసేపని చేస్తున్నారు. రెండురోజుల క్రితం కాంగ్రెసు లేబరు ఎం. ఎల్. ఎ. కన్నియప్పన్, కామ్రేడ్ రామలింగాన్ని (యూనియన్ ఆర్గనైజరు) తన దగ్గరకు పిలిచి, రౌడీలచేత కొట్టించాడు.

"కమ్యూనిస్టుల్ని నరకాలి!" అంటూ చిందులుతొక్కాడు. ఈవేళ కామ్రేడ్స్ మురుగేశన్ (జిల్లా కమ్యూనిస్టు కమిటీ సభ్యుడు) సూరారెడ్డి చూళై కార్మిక పేటలో పికెటింగు ఆర్గనైజు చేయడానికి వెళ్తే కార్పొరేషన్ కౌన్సిలర్ కన్నప్పర్ 50 మంది కాంగ్రెసువాదులతో వచ్చి, పికెటర్లను చుట్టుముట్టాడు. "ఈమూర్ఖుల్ని ఏటంట్లను కత్తులతో పొడవండి; ఇప్పుడే, యిక్కడే పొడవండి" అని కేకలు వేశాడు. కొంతమంది బాకులతో కామ్రేడ్సు మురుగేశన్, సూరారెడ్డిగార్లను పొడవడానికివచ్చారు. కాని యితర కాంగ్రెస్ వాదులు "ఈబాకులే వాళ్ళ చేతుల్లో పెట్టి, పోలీసుస్టేషన్‌కి తీసుకెళదాం!" అని సలహా యిచ్చారు. ఇలా వారు చేసే ప్రయత్నాన్ని కామ్రేడ్సు మురుగేశన్, సూరారెడ్డి నిరోధించారు. ఆత్మరక్షణ చేసుకోవడంలో తీవ్రంగా గాయపడ్డారు.

అమల్నేర్ కాల్పులు

నెహ్రూకు కామ్రేడ్ మిరాజ్‌కర్ తంతి

బొంబాయి, అగస్టు 30

అగస్టు 27న అమల్నేర్ బట్టలమిల్లు కార్మికుల సమ్మె సందర్భంలో పోలీసులు నిరాయుధులైన ప్రజలపై తుపాకులు కాల్చడమువల్ల మొత్తం 9 గురు చనిపోయారు. 69 గురికి గాయాలు తగిలాయి. చనిపోయిన వారిలో యూనియన్ ప్రెసిడెంటు, కార్యదర్శి కూడా ఉన్నారు. తక్షణమే ఈ విషయంలో జోక్యం కలిగించుకోవలసిందని కోరుతూ, కామ్రేడ్ మిరాజ్‌కర్ (బొంబాయి రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అధ్యక్షుడు) జవహర్లాకి టెలిగ్రాం ఇచ్చాడు.

తొలివార్తలు

న్యూఢిల్లీ, అగస్టు 30

ఈ రోజు సాయంత్రం కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశం ముగిసింది.

తాత్కాలిక ప్రభుత్వ సభ్యులు 12 గురిలో 9 మంది రేపు ఢిల్లీకి వస్తారు. ఎల్లుండు వీరందరూ సమావేశమై ప్రభుత్వ శాఖలను ఒకొకరు పంచుకొంటారు. ఆ తర్వాత నెహ్రూ వైస్రాయిని చూస్తారు. సోమవారం పదవీ స్వీకారానికి రాజాజీ, బలదేవసింగు, షాఫత్ అహమ్మద్‌గారలు రారు.

Microfilmed from photocopy

వైస్రాయి మాటనిల్పుకోలేదు

తాత్కాలిక ప్రభుత్వ నిర్మాణంపై జిన్నా విమర్శ

బొంబాయి, ఆగస్టు 30

నేడు 'డాన్' సంపత్రంలో జరిగిన మహాసభలో జనాబ్ జిన్నా ఇలా ఉపన్యసించారు.

"దేశంలోని ముస్లిము లందరినీ, ముఖ్యంగా జాతీయముస్లిములు - జమియత్ ఉలేమాలు, ఖాక్సార్లు అహరార్లు మొదలైన వారిని - లీగులో చేరమని మనవి చేస్తున్నాను. మనమంతా ఏకంగా ఉంటే, విరోధుల కైతాని ప్రయత్నాలన్నీ పటాపంచలవుతాయి.

"నేడు మనపై క్రమ్ముతున్న విషాద మేఘాలను మనం విస్మరించరాదు. ప్రధాన రాజకీయపక్షాల మధ్య రాజీపడరానిదే అధికారం భారతీయుల హస్తగతం చెయ్యమని 1940 అగస్టులో బ్రిటిష్ ప్రభుత్వం చేసిన వాగ్దానాన్ని భంగపరచారు

"ప్రధానపార్టీలమధ్యసమాధానంకుదరనిదే రాజ్యాంగ నిర్మాణసభను కూడా ఏర్పరచమని అప్పుడు బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించింది.

"ఇప్పుడా ప్రభుత్వ వాగ్దానాలన్నీ విత్తయిపోయాయి. ఇది ముస్లింల కొక గట్టిదెబ్బ. కాని, ఇలాంటి ఆటంకాలు మనల నేమాత్రం కదిలించలేవు.

వైస్రాయి వాగ్దానభంగం

"వైస్రాయి తనరేడియోప్రసంగాన్నిచాల జాగ్రత్తగా తయారుచేశారు. తన వాగ్దానాలన్నింటినీ భగ్నంచేశారు. బ్రిటిష్ ప్రభుత్వానికి, లేబర్‌పార్టీకి ఇక్కడి పరిస్థితులన్నీ సరిగా తెలియవనుకుంటాను.

"ఈరోజు కాంగ్రెసు సంతృప్తిపడొచ్చు. కాంగ్రెసును సంతోషపరిచామని బ్రిటిష్ ప్రభుత్వమూ సంబరపడవచ్చు. కాని మనం వీటన్నిటికి సిద్ధంగానే ఉన్నాము.

"బ్రిటిష్ ప్రణాళికను లీగు పూర్వం అంగీకరించింది. కాని వైస్రాయి వెంటనే తన ప్రతిపాదనలను మార్చుతున్నారు. వీటన్నిటి వెనకాల ఏదో రహస్యం ఉంది. ముస్లింలీగును తోసిపుచ్చి కాంగ్రెసుతోకలిసి కుట్రచేశారు."

"ఈలోగా హిందూ కాంగ్రెసు రాజ్య స్థాపనవల్ల మన అసమ్మతిని మౌనంగా ప్రతిఘటించాలి. ఇందుకు చిహ్నంగా దేశమంతటా, సెప్టెంబరు 2 వ తేదీన ముస్లిములందరు తమ ఇండ్లపై నల్లజెండాలు పెట్టాలి. షాపులపైన ముస్లిం కార్యాలయాలపైన నల్లజెండాలను ఎగరవెయ్యాలి. ఆరోజు స్త్రీ పురుషులు, ముస్లిములకు జరిగిన అత్రమాన్నెదుర్కొనే ధైర్య స్థైర్యాలు తమకివ్వవలసిందని భగవంతుని ప్రార్థించమని కోరుతున్నాను"

సెప్టెంబర్ 2 చరిత్రలో దుర్దినం

లియాఖతాలీఖాన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 30

ముస్లింలీగు కార్యదర్శి, లియాకతాలీఖాన్ ఈ క్రింది ప్రకటన చేశారు:

"మేమెన్ని హెచ్చరికలు చేసినా, కేంద్రములో ఫాసిస్టు హిందూప్రభుత్వాన్ని బ్రిటిష్ ఏర్పరచింది. ఈ ప్రమాదకరమైన ప్రణాళికను బ్రిటిష్ ప్రభుత్వం కొనసాగించదలచుకుంది. సెప్టెంబరు 2న కొత్త ప్రభుత్వం పదవిలోకి వస్తుంది.

"ఆ రోజు (సెప్టెంబరు 2) చరిత్రలో దుర్దినం. ఆ రోజు పదికోట్ల ముస్లిములపై పీడనకు ప్రారంభోత్సవం జరుగుతుంది.

"మన ముందున్న పోరాటం చాల దీర్ఘమైనది, కఠోరమైనది కూడా. అన్ని త్యాగాలకు ముస్లిములు సంసిద్ధులు కావాలి.

"లీగు పోరాటాన్ని త్వరగా ప్రారంభించాలని ప్రతిరోజూ సందేశాలు వస్తున్నవి కాని, లీగుపిలుపు ఇచ్చేవరకు వేచి ఉండమని కోరుతున్నాను. మన శత్రువులు సంసిద్ధులై వున్నారు. మనం కూడా క్రమశిక్షణతో పోరాటం నడిపితేనే వారితో జయప్రదంగా పోరాడగలం.

హిందూ - ముస్లింలు సోదరులు

లక్నో, ఆగస్టు 30

తాత్కాలిక ప్రభుత్వ సభ్యుడు సయ్యద్ అలీ జహీర్ యిలా అన్నారు.

"నేను తొలినుండీ, హిందూ ముస్లిం ఐక్యతను కోరుతున్నాను. హిందూముస్లింలు సోదరుల నీ సంధియుగంలో నా బాధ్యతను గుర్తెరిగే తాత్కాలిక ప్రభుత్వంలో చేరాను.

యు. పి. కమ్యూనిస్టులకు కఠినశిక్షలు

కాన్పూరు, ఆగస్టు 30

అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో కొందరు దుకాణదార్లనుకొట్టి. దుకాణాలుదోపిడీ చేశారనే నేరంక్రింద ముగ్గురు కమ్యూనిస్టుపార్టీ సభ్యులకు యీ వేళ సెషన్సుజడ్జి జైలు శిక్ష విధించారు. కామ్రేడ్ రామస్వరూప్ గుప్తాకు 2 సంవత్సరాలు, కామ్రేడ్సు రాంభజన్-శ్రీరామ్‌లకు ఒక సంవత్సరం చొప్పున శిక్ష విధించారు.

దక్షిణాఫ్రికానుంచి భారతీయుల్ని పంపివేసేయత్నం

ప్రిటోరియా, ఆగస్టు 30

వచ్చే శుక్రవారంనాడు ఆగ్నేయ ట్రాన్సువాల్‌లో స్టాండర్టన్ బ్రాంచి యునైటెడ్‌పార్టీ (జనరల్ స్మట్సుపార్టీ) సమావేశం కాబోతూ.డి. అందులో కొందరు సభ్యులు, దక్షిణాఫ్రికాలో జన్మించని భారతీయుల నందరినీ వెంటనే దేశంవిడిచి పొమ్మనాలనీ, సత్యాగ్రహోద్యమంలో పాల్గొనే భారతీయుల్ని దేశాంతరం పంపించాలనీ, ఒక తీర్మానం పెట్టబోతున్నారు. ఇండియాతో దక్షిణాఫ్రికా ఎట్టి సంబంధం పెట్టుకోరాదని కూడా ఆ తీర్మానం సూచిస్తోంది.

వర్కింగ్ కమిటీలో జయప్రకాశ్

ఢిల్లీ, అగస్టు 31

మహారాష్ట్రంలో కాంగ్రెసు కార్యక్రమాన్ని ఇంకా తీవ్రంగా కొనసాగించడానికింటూ, అచ్యుత పట్వర్ధన్ రాజీనామా యిచ్చారు. ఆయనస్థానే జయప్రకాశ్ నారాయణను వెంటనే నియమించారు. జయప్రకాశ్ అందుకు అంగీకరించారు.

ప్రత్యేకాంధ్ర రాష్ట్రం నిర్మింప బడాలి

రాజ్యాంగసభ బౌండరీ కమిషన్‌ను వేయాలి

డాక్టరు పట్టాభి ప్రకటన

ఢిల్లీ, అగస్టు 30

"త్వరలో సమావేశం కానున్న రాజ్యాంగ నిర్మాణసభ, భాషాప్రయుక్త రాష్ట్రాల సమస్యను పరిష్కరించడం అవసరం"

— అని యీవేళ డాక్టరు పట్టాభి ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఆయన ఇలా చెప్పారు:

"భాషాప్రయుక్త రాష్ట్రాలను వేరుచేయాలనే ఆందోళన మన దేశంలో 50 సంవత్సరాలుగా జరుగుతోంది. ఆంధ్రులు ఈవిషయమై 33 సంవత్సరాల నుంచి ఆందోళన చేస్తున్నారు. మొదట యీ ఉద్యమం స్వతంత్రంగా ప్రారంభమయింది. త్వరలోనే కాంగ్రెసు కూడా దీన్ని తీసుకొంది. మద్రాసు శాసనసభ ప్రత్యేకాంధ్రరాష్ట్రం అవసరమని తీర్మానాలు చేసింది. మొదటి మద్రాస్ కాంగ్రెస్ ప్రభుత్వం(రాజాజీ) దీని ఆవశ్యకతను తెలియజేస్తూ ఇండియా కార్యదర్శికి సిఫార్సు చేశారు. ఇప్పుడు రాజ్యాంగ నిర్మాణసభ మొదటిలోనే ప్రత్యేకాంధ్రరాష్ట్ర వాంఛకు కార్యరూపం ఇవ్వవలసిన అవసరం ఉంది.

"ఆంధ్రులు యీ ఉద్యమం ప్రారంభించాక కర్ణాటకులు కూడా ప్రత్యేక రాష్ట్రం కొరకు ఆందోళన ప్రారంభించారు. కర్ణాటక రాష్ట్రంలో ఒకభాగం బ్రిటిష్ ఇండియాలోను మరొకభాగం సంస్థానాలలోను ఉండడంవల్ల, అన్నిభాగాలూ కలిపి ఒకే రాష్ట్రంగా ఏర్పాటు చేయాలని వారు వాంఛిస్తున్నారు.

"సిల్హెట్, కాచార్ జిల్లాలు కాంగ్రెసు నిబంధనావళి ప్రకారం బెంగాల్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీకి అధీన భాగాలుగానున్నాయి కాని ప్రభుత్వ శాసనాన్ని బట్టి అస్సాం రాష్ట్రంలో ఉన్నాయి. మలయాళులు దక్షిణ కెనరలోని కాసర్‌గోడ్ తాలూకా, నీలగిరి జిల్లాలోని గూడలూర్ తాలూకా, కావాలంటున్నారు. ఆంధ్ర - ఒరిస్సా రాష్ట్రాలకు పొలిమేరలోనున్న కొన్ని ప్రాంతాలు ఉభయులూ కావాలంటున్నారు. కాబట్టి ఏ రాష్ట్రంలో ఏ ప్రాంతాలుండాలి - అనే సమస్యను పరిష్కరించడానికి రాజ్యాంగ నిర్మాణసభ ఒక ఉపసంఘాన్ని నియమించడం అవసరం. ఒక్కొక్క రాష్ట్రం యొక్క సరిహద్దులు నిర్ణయించడానికి ఒక బౌండరీ కమిషన్‌ని కూడ నియమించాలి. అది 2 నెలలలోగా తన నివేదికను సమర్పించాలి.

"వివిధ రాష్ట్రాలకు ప్రత్యేక రాజ్యాంగాలు ఉండాలని ఆరోపిస్తే, ఆ సమస్యను పరిష్కరించాలి.

"ఢిల్లీలో రాజ్యాంగ నిర్మాణసభ సమావేశం జరగడానికిముందే ఒక కన్వెన్షన్ ఢిల్లీలో జరిపి, ఆ కన్వెన్షన్ ద్వారా రాజ్యాంగ నిర్మాణసభపై ఒత్తిడిచేయడం అవసరం. ఇందుకై అన్ని రాష్ట్రాలూ ను ప్రజాభిప్రాయం ప్రకటించుటకేలా శ్రద్ధవహించాలి."

ఆంధ్రమహాసభ కార్యకర్తపై పోలీసు దురంతం

హుజూర్‌నగర్ అగస్టు 27

22-8-46 తారీఖున చిలుకూరులో ఆంధ్ర మహాసభ కార్యకర్తయైన శ్రీ వేనేపల్లి అంజయ్యగారు బస్సుస్టాండువద్ద నిలబడియుండగా, స్థానిక పోలీసుపటేలుఐన వేనేపల్లి అనంతరామయ్య వీరి ముఖ్య సహచరుడైన నర్సింహ్వారావు కలిసి అన్యాయంగా అకారణంగా లాఠీలతో చావమోదిరి. ఇందుకు అంజయ్యగారు వీరి నిరంకుశ దోపిడీవిధానానికి అడ్డురావటమే కారణము. తిరిగి మొగుణ్ణికొట్టి మొరపెట్టుకున్నట్లు పై దోపిడీదార్లు వెంటనే కోదాడు ముంతజిలు కట్టుకొని కార్యకర్తలే తమను కొట్టినట్లు ఝూటా కేసులను, లంచాలద్వారా, కల్పించి పెట్టుచున్నట్లున్నూ, మరియు కార్యకర్తలను అరెస్టుచేయుటకు పోలీసువారు ప్రయత్నించుచున్నట్లు రూఢిగా తెలుస్తుంది. ఈ విషయం తాలూకా కమిటి ఉపాధ్యక్షులైన బి. రామకృష్ణశాస్త్రిగారు స్వయంగా చిలుకూరు వెళ్ళి సబ్‌ఇన్‌స్పెక్టరుని తెలిసికొని కార్యకర్తల మోసమేమి లేనట్లు రిపోర్టు అందచేసినారు. ముఖ్యంగా ప్రభుత్వ విధానమెట్లుంటుందో చూడవలయును.

గుడివాడలో మున్సిపల్ సమ్మె పరిష్కారం

గుడివాడ, అగస్టు 29

మున్సిపల్ కౌన్సిలర్లు కొంతమంది సమ్మెనోటీసులో లోగల కోర్కెలను ఆమోదించుటకు సిఫారసు చేయగా మిగిలిన అంశము లన్నిటినీ మద్రాసు ప్రభుత్వమునకు రికమెండ చేస్తామనియూ, సమ్మెరోజులకు జీతము రికమెండు చేస్తామనియూ సమ్మెదారులమీద ఎటువంటి చర్య తీసుకోకుండా చూస్తామనియు, లిఖితపూర్వకంగా హామీయిస్తూ కార్యదర్శిని కోరిన విమ్మట 29-8-46 వ తేదీ నుండి పనివార్లందరు పనిలోనికి వెళ్ళుతున్నారు.

ప్రజలమీద దాడికి 11 నెలల సన్నాహం

కాశ్మీర్‌లో రక్తపాతానికి ప్రభుత్వానిదే బాధ్యత

ఎంతో కాలంనుంచి, కాశ్మీర్ సుందరమైన దేశంఅని ప్రసిద్ధి. అక్కడి ప్రజలు కాంతిమైన వాళ్ళనీ, విజ్ఞానవంతులనీ ప్రఖ్యాతివుంది. అక్కడివసంతాలు ఎంతో మెచ్చుకోదగినవి. ఎక్కడెక్కడి దేశాలనుంచో ప్రజలు వినోదయాత్రకు ఆ కాశ్మీర్ వస్తారు.

ఇటువంటి సుందరదేశం, ఎంతో ప్రకృతి సంపదగల కాశ్మీర్ దేశంలో నేడు దరిద్రం బాధ, పీడన, కరువుతాండవమాడుతున్నాయి. ప్రజలలో జీవంఅనేదే చచ్చిపోయింది. ఈ వైపరీత్యం చూసేటప్పటికి మా హృదయాలు చివికిపోయినాయి. కాశ్మీర ప్రజల దుస్థితిని పోగొట్టి, ప్రకృతియిచ్చిన సౌందర్యాన్ని నిలబెట్టాలని ఎంతో వాంఛించాం.

ఈ కోరికతోనే ఎన్నికష్టాలువచ్చినా ఎదుర్కొని పనిచేశాం. ఈకోరికే ప్రజలకు నూతనజీవం యిచ్చింది. ఈ పరిస్థితులన్నీ పరిశీలించే, "జమ్మూ, కాశ్మీర్ జాతీయ మహాసభ" కాశ్మీరానికి ఒక రాజ్యాంగ ప్రణాళికను తయారుచేసింది.

బ్రిటిష్‌ప్రభుత్వానికీ సంస్థానాలకూ మధ్య జరిగిన ఒడంబడికలకేమీ విలువలేదని జాతీయమహాసభ స్పష్టంగా చెప్పేసింది. కాశ్మీర్ ప్రజల్ని అమ్మివేసిన అమృతసర్ ఒడంబడికకూడా చెల్లడానికి వీల్లేదు పశువుల్ని అమ్మినట్లు ప్రజల్ని అమ్మటం, కొనుక్కోడం మేమంగీకరించం.

బ్రిటిష్ మంత్రుల ప్రకటన

గత మార్చినెలలో బ్రిటిష్ ప్రధాని ఒక ప్రకటన చేశాడు. భారతదేశం త్వరలో స్వాతంత్ర్యం పొందేటందుకు అవసరమైన ప్రయత్నాలు పూర్తిగా చేయడానికై రాయబారవర్గాన్ని ఇండియాకు పంపుతున్నామన్నాడు. అక్కడ ఎటువంటి ప్రభుత్వము వుండాలి. బ్రిటిష్‌సామ్రాజ్యంతో ఎటువంటి సంబంధాలు కలిగివుండాలి. అనే విషయాలన్నీ భారతీయుల నిర్ణయానికే వదలివేస్తున్నామన్నాడు.

అంటే, బ్రిటిష్ సామ్రాజ్యంతో సంస్థానాలు చేసుకున్న ఒడంబడికలు ఈ నూతన దశలోని కొత్త పరిస్థితులకు విరుద్ధమన్న మాట. దానికితోడు రాయబార వర్గంవారు మే 16 న చేసిన ప్రకటనలో "స్వతంత్ర భారత దేశానికి కొత్త రాజ్యాంగ చట్టం తయారు కావడంతోనే, సార్వభౌమాధికారంకూడా రద్దవుతుంది" అన్నారు. సార్వభౌమాధికారంతోపాటు ఆనాటి ఒడంబడికలు సనదులూకూడా పోవలసిందనే. దీనిఅర్థం.

రాయబారవర్గం ప్రకటనతో అమృతసర్ సంధి రద్దుఅయిపోతుంది. నూతన ప్రభుత్వం ప్రజల ఇచ్ఛానుసారంగా ఏర్పడాలి. 'క్విట్ కాశ్మీర్' నినాదం ఈవాంఛనే నిరూపిస్తుంది.

ప్రజల పరిస్థితులు

1944 లో కొన్ని రాజ్యాంగ సంస్కరణలు జరిగాయి. అవి ఎంతో అసంతృప్తికరంగావున్నా, మేము వాటిని అమలు జరిపించాలనే అనుకున్నాం. ఆలా చేయడం ద్వారా సంస్థానాధీశునితో సంబంధం పెట్టుకోవచ్చునని. తద్వారా అవసరమైన మార్పులు వేగంగా జరిగించేందుకు వీలపడుతుందనీ, మా అభిప్రాయం. కాని మా ఆశలన్నీ వ్యర్థం అని తేలిపోయింది. జమ్మూ కాశ్మీర్ ప్రజల బాధలకీ, దారిద్ర్యానికీ, విముక్తిలేనే లేకపోయింది.

మహాదరిద్రం అనుభవిస్తున్న ప్రజాసామాన్యంపై, వేళ్ళపై లెక్కపెట్ట తగిన

కోర్టులో షేక్ అబ్దుల్లా ప్రకటన

రాజద్రోహకరంగా ఉపన్యసించాడనే నేరంమోపి, శ్రీనగర్‌లో విచారింపబడుతూన్న కాశ్మీర సింహం షేక్ అబ్దుల్లా కోర్టులో ఇచ్చిన స్టేటుమెంటు కాశ్మీర సంస్థానంలో జరుగుతూన్న నిరంకుశ చర్యలమీద, భారత ప్రజలముందు పెట్టిన 'ఛార్జీ షీటు' అని చెప్పాలి. ఈ దురవస్థలు ఒక్క కాశ్మీర్‌లోనేకాదు. దేశం అంతటా వున్న ఆరేడు వందల సంస్థానాలలోనూ ఇదే స్థితి.

ఈ స్వాతంత్ర్య యోధుని కేసులో తీర్పు సెప్టెంబరు 3 వ తేదీన చెప్పబడుతుంది.

పెద్ద-చిన్న జాగీర్దార్లు అంతులేని పెత్తనం చలాయిస్తున్నారు. జమ్మూ రాష్ట్రంలో, ముఖ్యంగా చినానీ, పూంచ్‌లలో జాగీర్దారీ పద్ధతి ప్రజల్ని పీల్చి పిప్పిచేస్తూంది.

కాశ్మీర, జమ్మూ రాష్ట్ర నివాసుల్ని హిందువులయినా, మహమ్మదీయులయినా సరే, సైన్యాలలోకి తీసుకోరు. కాశ్మీరులు బ్రిటిష్‌సేనలలో చేరవచ్చు, అలాగే చేరారు. మంచి మన్ననలుకూడా పొందారు, కాని, వారికి కాశ్మీరంలో మాత్రం సైనిక సేవ నిషేధం!

ఆయుధధారణ విషయంలోకూడా, ఎవరో కొద్దిమంది ఉన్నత తరగతి వారికితప్ప ప్రజాసామాన్యానికి వాటిని ధరించే అధికారం లేదు. ఈ విషయంలోమటుకు హిందువుల మీదగాని, మహమ్మదీయులమీదగాని, అభిమానంచూపడంలేదు. అసలు కాశ్మీరు, జమ్మూ రాష్ట్ర ప్రజలమీదే ప్రభుత్వానికి విశ్వాసంలేదు.

సంస్థానంలో ప్రకృతిసంపద కావలసినంత వుంది. కాని దానిని ప్రజలకై వినియోగించేటందుకు ఏమీ ప్రయత్నాలులేవు. ప్రపంచం అంతా మారిపోతున్నా, కాశ్మీరం వెనకటి దశలోనేవుండిపోయింది. ఆ ప్రజలు దరిద్రంలోనే తన్నుకులాడుతూన్నారు. దీనికి కారణం కేవలం ప్రభుత్వ నిరంకుశత్వం తప్ప వేరుకాదు. దానికి ఒక్కటేమందు. ప్రజాప్రతినిధులు ప్రజల క్షేమంకోసం, అభివృద్ధికోసం దేశంలోని ఆర్థిక స్థితిని ఒక క్రమపద్ధతిలో అభివృద్ధి పరచాలి. ప్రజలకి తగు చదువూ, విజ్ఞానం కలిగిస్తేతప్ప వారి జీవిత స్థితిని ఉన్నత స్థాయిలోకి ఏ సంస్థాన ప్రభుత్వమూ తీసుకురాలేదు. కాశ్మీర్‌సంస్థానంలో చదువుకున్నవారు నూటికి ఆరుగురు. ఉన్నతవిద్య నూటికి ఒక్కరికి మాత్రమే వుంది ప్రజలకి సంబంధించిన ఏకాటికి అనాయం మే 11 లు మాత్రమే. ప్రభుత్వ పక్షాన నిర్మాణము ఎలావున్నాయో చెప్పడానికి ఇంతకంటె వేరే మాటలు అక్కర్లేదు. ఈ ప్రభుత్వం పోవాలనేది స్పష్టమే మా 'క్విట్ కాశ్మీర్' నినాదంలో వ్యక్తపరచబడింది.

ప్రధానమంత్రులు వస్తున్నారు, పోతూన్నారు, కాని, కాశ్మీర్ పరిస్థితుల్లోమాత్రం మార్పులేదు. అది మా దురదృష్టమేమో అనిపిస్తూంటుంది.

యుద్ధం వచ్చింది. ప్రపంచం అంతా దిరిపోయింది. ముందుకి సాగిపోయింది కాని కాశ్మీర్‌లో కదలిక లేదు. అక్కడి నియమాలు తోస్తే వెనక్కి నడవడమేగాని, ముందుకి తిరగడం మరచిపోయాయి. 1942 — 43 ఘటనలు భారత దేశములో మూలమూలలనున్న ప్రజా సముదాయాన్ని మూలమట్టుగా కదిలించేశాయి. భారతదేశంలోని ఇతర ప్రదేశాలలో మాదిరిగానే ఇక్కడా ప్రజలలో రాజకీయ చైతన్యం అభివృద్ధి పొందింది. ఈ దరిద్రం బాధలూ ఇంకా ఎంతకాలం అనుభవించడం అనే కొందర ప్రజల్లో ఏర్పడింది. కాని, అభివృద్ధికి మార్గాలన్నీ మూసివేయబడిపోయాయి.

(మిగతా 10 వ పేజీలో)

బ్రిటిష్ సేనలు వైదొలగినప్పుడే మనకు నిజమైన స్వాతంత్ర్యం

ఈమధ్య జూన్ 21 తేదీతో ప్రకటింపబడిన ఆర్మీ ఆర్డరు ఒకటినాకు చిక్కింది. "హిందూదేశంలో బ్రిటిష్ సైనికుల ఆవశ్యకత" ఇదీ దాని శీర్షిక. ఆ ఆజ్ఞాపత్రం ఈవిధంగా ప్రారంభమయింది.

"తాము హిందూదేశానికి ఎందుకు వచ్చారో తెలియని బ్రిటిష్ సైనికులు ఎందరో ఇక్కడవున్నారు. వారికి సంగతులన్నీ తెలియచెప్పాలి.

ఇందుకై "ఇంగ్లండ్‌నుంచి క్రొత్తగా వచ్చిన సైనికులందరికీ సాధ్యమైనంత శీఘ్రంగా" ఉపన్యాసాల నిప్పించే ఏర్పాటు చేయాలని ఆ ఆజ్ఞాపత్రం చెబుతోంది.

తర్వాత ఉపన్యాసాలలో వివరించవలసిన సంగతులన్నీ వరసగా ఇచ్చుకొచ్చారు.

(1) "భారతీయుల ప్రభుత్వం యేదోఒక రూపంలో ఏర్పడేవరకూ దేశంలో పరిపాలన బాధ్యత బ్రిటిష్‌ప్రభుత్వంమీదనే వుంటుంది. అంటే శాంతిని కాపాడవలసిననైతిక బాధ్యత బ్రిటన్‌దన్నమాట. శాంతిని కాపాడ్డం కోసం బ్రిటిష్ సైనికులు వుండాలి. ఈ దేశంలో తరుచుగా వస్తూన్న మతకలహాలలో నిష్పక్షపాతంగా వ్యవహరించగలిగే వారు ఒక్క తెల్లసైనికులే."

(2) "బ్రిటిష్ సామ్రాజ్యానికీ, ఇండియాకీ మధ్య వాణిజ్యరీత్యా, సైనిక రక్షణ రీత్యా, ఆర్థికంగా, మానసికంగా అవినాభావ సంబంధాలు వున్నాయి."

(3) "ఎందరో బ్రిటిష్ పౌరులు ఇండియాలో వుంటున్నారు. బ్రిటిష్ ప్రభుత్వమూ, బ్రిటిష్ ప్రజలూ ఇండియాలో ఎంతో పెట్టుబడి పెట్టారు."

(4) "ఇండియాలో ఇప్పుడు గొప్ప రాజ్యాంగ సంస్కరణలు రాబోతున్నాయి. ఆవేశాలు పెరిగివున్న యీ సమయంలో అదుపులో వుంచేవాళ్ళెవ్వరూ లేకుంటే, ఎంతో రక్తపాతం జరిగిపోతుంది."

(5) "అందుచేత బ్రిటిష్ సైనికుడు హిందూదేశంలో ఎందుకు వున్నాడంటే, శాంతిని కాపాడడానికై బ్రిటిష్ ప్రభుత్వానికి గల బాధ్యతను నెరవేర్చడానికిమాత్రమే. కనుక అతడు—

(క) సామ్రాజ్య సంరక్షణకూ,

(ఖ) అట్టే అల్లరులు లేకుండా సంస్కరణలు జరిగేటట్లు చేయడానికీ,

(గ) తనతోడి దేశీయులను సంరక్షించడానికీ—తోడ్పడాలి."

ఈఆజ్ఞాపత్రం ఒకవజ్రపుతునక! "నిష్పక్షపాతంగా" "అదుపులోవుంచి" "శాంతిని కాపాడుతారు"! "గొప్ప సంస్కరణలు జరుగుతూన్న" సమయంలో "సద్భావం" కాపాడి "అవినాభావసంబంధాల"ను నిలపడానికి వారిక్కడ వున్నారు!

ఇదంతా ఎవరిని మోసగించడానికో?

"నిష్పక్షపాతం"! వాహ్!!

ఇంగ్లీషువాళ్ళ నిష్పక్షపాతం మనకి తెలియనిదా? ఆడ, మగ, పెద్ద, చిన్నా అని చూడకుండా, కాల్చివేయడంలో వాళ్ళు నిష్పక్షపాతంగానే వ్యవహరిస్తారు. మతకలహాలు వచ్చినపుడు ఒక్కరూ కనపడరు. కాని, హిందువులూ, ముస్లిములూ కలిసి బ్రిటన్‌ని ఎదుర్కొంటే మాత్రం, ఎక్కడ చూచినా వాళ్ళే.

ఇకఇండియాకీ, బ్రిటన్‌కీ నడుమగల సద్భావం' ఎటువంటిదో మనం ఎరగనిదేమీ కాదు. ఆసద్భావానికిచిన్నెలేజలియన్‌వాలాబాగ్ అష్టీ-చీమూరు హత్యలు, కలకత్తా బొంబాయిలలో అజాద్‌హింద్‌ఫౌజ్, భారతనావికుల సమ్మె ప్రదర్శనాలపై మిలిటరీ కాల్పుల ద్వారా ప్రకటించిన 'సద్భావం' ఎవరెరుగరు?

ఈ తీపిమాటలన్నీ పట్టి మోసం. అసలు రహస్యం బ్రిటన్-ఇండియాల నడుమనున్న 'వాణిజ్య, ఆర్థిక, సైనిక' సంబంధాల్ని కాపాడడం. 'బ్రిటిష్ పెట్టుబడుల్ని' రక్షించుకోడం; సామ్రాజ్య సంరక్షణకోసమే ఈ పన్నాగం అంతా.

అందుకోసమే బ్రిటిష్ సైనికులు ఇక్కడినుంచి పోతేగాని భారతదేశంపై బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పెత్తనం పోదు.

— రమేశచంద్ర

(పీపుల్స్‌వార్ నుంచి)

భారత నావికుల ప్రతిఘటనాశక్తి

భోనవాతాలో ...వాటి ఓడపై పనిచేసే భారత నావికులు ఈ మధ్యనే సమిష్టిగా పోరాడి, తమ న్యాయమైన హక్కులను గూర్చి అధికార్లను ఒప్పించారు.

ఆగస్టు 19 న 3 హిందూ పండగలు వచ్చాయి. మామూలుగా నావికులు ఆరోజున సెలవు పుంటుందనుకున్నారు. కాని అధికారులు సెలవు నిరాకరించారు. అసంతృప్తితోనే నావికులు పనిలోకి వెళ్ళారు. కాని వారు పనిచేసే ధోరణివేరు.

...

వైజాగ్ సింధియా ఓడల కంపెనీలో 2500 మంది కార్మికుల సమ్మె

యజమానులు కాంగ్రెసు తీర్మానాన్ని వినియోగించుకుని కార్మికుల హక్కులను నిరాకరిస్తున్నారు

యజమానులకు కార్మికులకు మధ్య వచ్చినపోరాటం క్రమేపి, కార్మికుల్లో కార్మికులకు (కాంగ్రెసు - కమ్యూనిస్టు) మధ్య తగాదాగా మారి, రెండు చీలికలయాయి. రెండు కార్మికసంఘాలు పనిచేస్తున్నాయి. బలమైన ఒకే కార్మికసంఘం లేనందున యజమానుల ఆటలు యధేచ్ఛగా సాగాయి. 1943 నుండి నేటివరకు కార్మికులకు ...

సెలవు యివ్వండని కార్మికులు కోరితే యివ్వ నిరాకరించిన యజమానులు తానాడు ... కాంగ్రెసు తీర్మానాన్ని వుపయోగించుకుంటున్నారు.

...

కార్మికుల దుర్భర పరిస్థితి

...

జీతాలు కరువుభత్యం

...

కాంగ్రెసు తీర్మానాన్ని ఉపయోగించుకొంటున్నారు

...

నెలలో రు. 32-4-0 సంపాదించాలో చెప్పమని యజమానులను కోరుతున్నాను.

కంపెనీలో పనిచేయునపుడు దెబ్బలు తగిలితే దెబ్బ తగిలినవి మొదలు తిరిగి ...

ఆంధ్రులంటే సవతితల్లి ప్రేమ

...

—యం. వి. భద్రం

చిన్న కథ ★

పాలికాపు

★ అవసరాల సూర్యారావు

రోకలిబండలాగ నడుచుకుంటూ రాముడుగారు బస్తీలో కాలుపెట్టారు. ఎంత బస్తీ! తారురోడ్డు ఎండకి నల్లతాచులా మెరిసిపోతోంది. లారీలు ముందునించీ, వెనకనుంచీ రాద రావ చిందొతుల్లాగ... నడుస్తున్నారు. రెండువక్కలా రోడ్డువార షాపులు చూడ చూ చిత్రంగా వున్నాయి. ...

...

అనల పతాకం

★

పరివంచా అప్పలస్వామి

అరుణ పతాకం అనల పతాకం
అంబర వీధుల మెరసింది
కాంచన గంగా ధవళశిఖరిపై
రక్త దీధితులు విరిసాయి
బానిసలారా! వంచితులారా!
గొలుసుల త్రెంపుకు లేవండి
జయ జయ జయ జయ జయధ్వనులతో
కరములు దాటి త్రొక్కండి

అనల పతాకం అనల పతాకం
అనంతవీధుల సాగింది
సాగరవేలా సైకతభూముల
ఝుంఝూ పవనం రేగింది
అశ్రులు తుడిచి అనలం చింది
అతల వితలముల చూడండి
విషణ్ణ హృదయం విశీర్ణకాయం
బలివేదికపై నిలవండి

అనల పతాకం అనల పతాకం
అజస్ర మజస్ర మెగిరింది
కారాగృహముల కఠిన ప్రాంగణమున
వజ్రకవాటం పగిలింది
బానిసలారా! లేవండి
భైరవి మంత్రం చదవండి
ఆకలిప్రాణం వ్యాకులజీవం
ప్రళయం ప్రణవం పాడండి

అనల పతాకం అనల పతాకం
అనలం గరళం క్రక్కింది
ఉరుములు మెరుములు ఉల్కాపాతం
ధరిత్రి గడగడ వణికింది
బానిసలారా! వంచితులారా!
ప్రస్తరదైవం విడవండి
మంటలు! మంటలు! ధరిత్రినిండా
మంటల నాట్యం సల్పండి

అనల పతాకం అనల పతాకం
అంబర వీధుల మెరసింది
కాంచన గంగా ధవళశిఖరిపై
రక్త దీధితులు విరిసాయి!

వచ్చేరు. సచ్చురిపి కిరుపులోంది కాటోలాను! అది గుంపులోంచి ఏడుస్తున్నాది. మహాచి పొక్కుల మొహం జేవురించింది. మాటెత్తడు ఖంగావుంది. పట్టణవాసంలో పేదవారి ...

...

(మిగతా 12 వ పేజీలో)

సంఘ బలమున్నాది అడ్డెవరురా?

"ఆరుద్ర"

చేనూర్పు పనిచేస్తే తిండేదిరా?
చెమటోర్చు పనిచేస్తే సరుకేదిరా?

మొకపెడితే వినరింక వికేడిదిరా?
నమ్మితప్పు వేరు దారేదిరా?

నమ్మినార్పె ద్రోహులుంటారురా?
నమ్మినావకే ముందు సాగాలిరా?

అధికార్లమాటలకి ఐదన్నరా?
అంతా ఒకసైతే భయమేలరా?

సంఘబలమను నారి సారించరా?
నమ్మి అమ్ముల నేరు సంధించరా?

సంఘబలమున్నాది అడ్డెవరురా?
నమ్మికట్టిన మనకు అడ్డెవరురా?

★ విజ్ఞానం-వికాసం

మిశ్రమ జాతులు - వాటి అభివృద్ధి

సామాన్యంగా తెలిసిన జంతువులలో చాల వాటికి లింగభేదముంది. కాని మనం రోజు చూస్తూవుంటే జంతువులలో కొన్నిటికి (ఉదాహరణకు నత్త, వానపాము) స్త్రీ పురుషలింగాలు ఒకేజీవిలో కలిసివుంటాయి. అలాగే మొక్కల్లోకూడా. పుల్లపురుగు (ఎండిపోయిన పుల్లలమీద ఉంటూ పుల్లల్లాంటి అవయవాలు కలిగి ఉండేవి) లాంటి కొన్ని పురుగుజాతులలో స్త్రీజీవులు మాత్రమే ఉన్నాయి.

లింగవిభేదాలు ఉండవలసిన అవసరం యేంటి అనే విషయం ఆలోచిద్దాం. జంతువులలోని అనేక జాతుల్లో - మనుష్యులలో సహా - పురుషజీవి సహాయం లేనిదే స్త్రీజీవి గర్భం ధరించలేదు.

ఇది యిలా వున్నా పట్టుపురుగులాంటి పురుగుజాతుల్లో కొన్ని పురుషజీవి సహాయం

హాల్డేన్

లేకుండానే గర్భం ధరించగలవు. వ్యాం కాని కప్పగ్రుడ్లను రసాయనిక పాతిపద్ధతుల్లో పిల్లలు చేయించడం చాల సులభం. కాగా, ఒక గ్రంథకర్త పురుష సంపర్కం లేని అతుకుండేలుకు పిల్లను పుట్టించానని చెబుతున్నాడు. కాని ఆ విషయాన్ని మళ్ళీ చూసేదాకా నమ్మేందుకు వీలులేదనుకోండి.

కాని పరిణామం చెందేకొలదీ చాలా జాతులు పురుషలింగాలను వదలివెయ్యడంగాని లింగభేదాన్ని నుసరించి స్త్రీ పురుషజాతులుగా చీలిపోవడంగాని జరిగింది. అందేతనే లింగభేదంయొక్క విలువ యేంటి? సామాన్యముగా జంతువుల్లోవుండే లింగభేదం దేనికి? అనే ప్రశ్నలు సహజంగా ఉత్పన్నమౌతాయి.

★

దీనికి జవాబుగా రెండు కారణాలుండవచ్చు

ఆత్మసంపర్కం కొన్ని జీవులకు నష్టం కలిగిస్తున్నట్లు కనబడుతుంది.

యీ విషయంలో సరియైన పరిశోధన చేసిన వారిలో డార్విన్ ప్రథముడు. పరపరాగ సంపర్కంవల్ల, ఆత్మపరాగ సంపర్కంవల్ల యేర్పడిన మొక్కల శక్తి సైతన్యాలను పోల్చిచూచాడు. తత్ఫలితంగా పరపరాగ సంపర్కంవల్ల యేర్పడినవే పెద్దవిగాను ఆరోగ్యంగాను ఉన్నట్లు గమనించేడు.

యిదే విషయాన్ని యితర చెట్లమీద జంతువులమీద చేసిన పరిశోధనలు ధ్రువపరిచాయి. ఆత్మసంపర్కం (సోదర సోదరి సంయోగం) వల్లగాని, దగ్గరసంబంధమున్న వాటి సంపర్కంవల్లకాని ఉత్పత్తి అయిన జీవికి పెరుగుదల నెమ్మదిగా ఉండటం, లేకపోతే నపుంసకత్వం యేర్పడటం తటస్థిస్తుంది.

కాని దగ్గర సంబంధంగల జంతువుల సంయోగంవల్ల ఒకతీరుగా ఉండే జాతులు తయారవుతాయి.

దూరరక్తసంయోగంవల్ల వివిధ మంచి లక్షణాల్ని కేంద్రీకరించడానికి అవకాశం ఉంటుంది.

ఉదాహరణకు, ఒకరకమైన గోధుమ మంచుగాలులకు బాగా నిలుస్తుందనుకోండి. అలాగే మరొకటి ఒక రకమైన చీడకు ఎదుర్కొగలదనుకోండి. పై రెండుజాతుల ప్రథమ సంపర్కంవల్ల యేర్పడిన విత్తనాల్లో యీ రెండు గుణాలు ఉండకపోవచ్చు. కాని కొన్ని తరాలతర్వాత తప్పక ఆరెండు లక్షణాలు కలుస్తాయి.

"ఒక జంతుజాతి ఆత్మ సంపర్కంగల కొన్ని గూత్రములుగా విడబడి, ఆయాగ్రూపుల, జంతువులమధ్య అప్పుడప్పుడు సంపర్కం జరిగితే, ఆజాతి పరిణామంలో గొప్ప అభివృద్ధి వస్తుందని" అమెరికన్ జీవశాస్త్రవేత్త

(మిగతా 12వ పేజీలో)

బాలబాలికలకు

అడవిలో ....

"— గతములో కీర్తి
కతలల్లి చెప్పారు
వనయేత దాచావు
ఉనికేక పోయెరా
బ్రతుకే బరువైయుంటె వినాడూ
కతపోరి సాధింత తొలిపేరు —"

పొద్దు వాలిపోతోంది. పాములాగా మెలికలు తిరిగి పోతున్న వాగుదరినే నడుస్తున్నాం. మిట్టపల్లాలుగావున్న రాళ్ళగుట్టల్ని దాటుకుంటూ పోతున్నాం. గుబురుగా పెరిగిన పొదలనించి కీచుమంటూ ఒకటే మోత. దూరాన్నుంచి నడిచి రావడంవల్ల బాగా నీరసంగా వుంది. దానికితోడు ప్రాణాల్ని కొరికితినే ఆడివిగాలి సాగింది. పొద్దుగుంకేకొద్దీ దూరాన్నుంచి వస్తున్న రకరకాల కూతలు గుండెల్ని పిండుతున్నాయి.

వాగువదిలి కొంత లోపలికి తిరిగాం. చెట్ల గుబురుల్లో దాక్కొన్న కోయవాళ్ళ గుడిసెలు దగ్గరికిరాగా వెన్నెల కనిపించాయి. రాత్రికి అక్కడే మా 'మజిలీ' అని అంతకుముందే మాకు తెలుసు.

కోయవాళ్ళకి, మా గురువుగారికి యేనాటినించో స్నేహం. వీళ్ళ గుడిసెల్లోనే మకాం వేశారట. మమ్మల్ని చూడగానే వాళ్ళంతా పట్టరాని సంబరంతో చుట్టేశారు. మా మూటలు తలా ఒకటి అందుకుని ఓ గుడిసెలో సర్దేశారు. కోయదొరలంతా మా చుట్టూ చేరారు. తరిమ్మా పిల్లా పీచు మా చుట్టూ చేరారు. వాళ్ళ అమాయకమైన చూపులు, పిస మాటలూ, వింత సంభాషణలూ మమ్మల్ని మరో లోకంలోకి తీసుకుపోయినట్లుంది. మేం బాగా అలిసిపోయామని తెలుసుకొని ఇన్ని పళ్లు, ఇంత తేనె తెచ్చిపెట్టారు.

మా గురువుగారిపట్ల వాళ్లు చూపించే ప్రేమ, భక్తి చూస్తే మా హృదయాలు పొంగిపోయినై. పాపమా కోయలెంత అమాయకంగా వుంటారు! పట్నాలకీ, పల్లెలకీ, ఈ కోయ గుడిసెలకి మధ్య ఎంతెంత భేదం! ఈ దౌర్భాగ్య దశనుంచి వాళ్ళ నుద్ధరించేందుకు గురువుగారు విశ్వప్రయత్నాలు చేశారట! దేశంలోని నాయకులతోను, ప్రభుత్వం వారితోను వ్యవహారాలు ఇప్పటికీ జరుపుతూనే వున్నారు.

ఆయన ఈ ఒక్క విషయంలోనేకాదు, మన తెలుగుజాతి, దేశం, భాష వీటిని గురించి ఆయన ఎన్నెన్నో పరిశోధనలు చేస్తుంటారు. ఆయన మన పూర్వుల చరిత్రలన్నీ వెదికి వాటిని పరిశోధించి లోకానికి వెల్లడి చేస్తున్నారు. ఒక్కొక్కప్పుడు నిద్రాహారాలు మానేసి కొండలకవాగనగ తిరిగి తిరిగి పరిశోధిస్తుంటారు. పరాయివాళ్ళ దాస్యాన్నుంచి బయటపడి స్వతంత్ర భారతదేశంలో స్వతంత్ర విశాలాంధ్ర ప్రజారాజ్యం స్థాపించడమే ఆయన జీవితాశయం. ఆయనకి మన పూర్వచరిత్రలమీదనున్న అభిమానం ఆశ ఎంతో గొప్పది.

ఈ సారి ఆయన వెంట తిరిగే అవకాశం దొరకడం నిజంగా మా అదృష్టం. ఈ సదవకాశాన్ని కల్పించింది మా బాలసంఘం. నలుగురిలోను సుహాసిని ఒక్కతే అమ్మాయి. వయస్సులో మా కన్నా చిన్నదైనా చదువు జనంలోను, తెలివితేటల్లోను మించిపోయింది.

గురువుగారు కోయదొరల్తో మాటాడి ఇవతలికి రాగానే '— కోట' ఇంకెంత దూరంలో వుందండీ? అని సుహాసిని అడిగింది.

'దగ్గర్లోనే వుందమ్మా! కొంత పడమటివేపు వెళ్ళిచూస్తే కన్పిస్తుంది. వెళ్తారా?' అన్నారు గురువుగారు. అలసి తీరింది గనక వెళదామనే వుబలాటపడ్డాం. మా వెంట ఒక కోయదొరని కూడా పంపించారు గురూజీ!

ఆకాశంనిండా కుంకం పూసినట్టుంది. పచ్చని అడివంతా ఎర్రదుమ్ము కొట్టుకున్నట్టుంది. దూరంగా చెట్లచాటున ఎత్తయిన దిబ్బ కనిపిస్తోంది. నేలకొరగిన గోడలు, రాళ్ళగుట్టలు చూచాయగా కన్పిస్తున్నాయ్. కోయదొర సైగల్తో గాలిలో ఎగురుతూన్న జెండాను చూచేం. ఆ జెండా కోయదొరలు పాలించేదట!

'మెగస్తనీస్ రాసింది ఇలాంటి దుర్గాల్ని చూసే కాబోలు' అన్నారు పూర్ణ. పూర్ణ మాలో పెద్దవాడు. మా కన్నా ఎక్కువ చదువుకున్నవాడు.

'మెగస్తనీస్! అతనెవరు?' అనడిగింది సుహాసిని.

'అతడు ఉత్తర హిందూస్థానంలోని మగధరాజ్యం పరిపాలించిన చంద్రగుప్తుని ఆస్థానంలో వున్న గ్రీక్ దేశపు రాయబారి. ఈ దేశం అంతా తిరిగి చూచిందెల్లా ఒక గ్రంథం రాశాడు. పోయిందిపోగా మిగిలిన పుస్తకంలో మన ఆంధ్రరాజులను గురించి విశేషాలు వున్నాయి!' సమాధానంచెప్పాడు పూర్ణ.

'ఎన్నేళ్ళనాటి సంగతి?' అన్నాడు చంద్రం.

'ఎన్నేళ్ళుగాతేం? దాదాపు 2250 ఏళ్ళనాటి మాట. ఆ నాడే మన ఆంధ్రులకి 30 దుర్గాలు 1 లక్ష సేన, 2 వేల గుర్రాలు, వేయి ఏనుగు లున్నాయని మెగస్తనీస్ రాశాడు. ఆ రోజుల్లో చంద్రగుప్తుని రాజ్యం తర్వాత మనదే పెద్దరాజ్యమని!' చెప్పాడు పూర్ణ.

'ఆ రోజుల్లోని విశేషాలుపూర్తిగా దొరుకుతున్నాయా?' అని సుహాసిని అడిగింది.

'ఇంకా పూర్తిగా తెలీడం లేదు. ఏదీ — మన పూర్వచరిత్రలను తెలుసుకోవాలన్న ఆదుర్దా ఎంతమందికుంది చెప్పు?' అన్నాడు పూర్ణ.

'మనకున్న ఆదుర్దా చాలదా?' అన్నాను నేను, కానేపు నవ్వుకొని చలి విపరీతంగా వుండడంవల్ల తిరిగి వచ్చేశాం.

భోజనాలయినాక కోయవాళ్ళు గుడిసె ముందు పెద్దపెద్ద కట్టెలు పోగేసి మంట బెట్టారు. పదిమందీ చుట్టూచేరి చలికాచుకుంటున్నాం. ఇంతలో నలుగురు పాట పాడడం ప్రారంభించారు. ఆ పాటను రాసింది మా గురువుగారేనని తర్వాత తెలిసింది.

అదికాలమ్ము నందు — ఓ యిరాజా!
అందరన్నా తమ్ములు ”
ఆ నాటి తెలుగోళ్ళు ”
అంతు చిక్కనివాళ్ళు ”
కొండల్లా కోనల్లో ”
కోటలే గట్టారు ”
కిష్టమ్మ గోదారి ”
ఇష్టాలె దీర్చాయి ”
సంద్రాల రెండింట ”
స్నానాలె చేశారు ”
కాలాలె మారాయి ”
కథగళ్ళు వచ్చాయి ”

* * *

మతమన్న పిచ్చులో — ”
మనిషి బుద్దే మారె ”
హెచ్చు తగ్గులు హెచ్చి ఓ యిరాజా
కచ్చెలే బెరిగాయి ”
యాగాలు పెరిగాయి ”
జీవాలె తెగినాయి ”
కత్తులే మెరిశాయి ”
నెత్తురే పారింది ”

* * *

బుద్ధదేవుడు నాడు — ఓ యిరాజా
పుట్టుకొచ్చాడయ్యా ”
మంచి మార్గము చెప్పి ”
మనసులన్నీ మార్చె ”
తిరుగు బాటొచ్చింది ”
దేశమే మారింది ”
రాజులే మారారు ”
రాజ్యాలె మారాయి ”
హెచ్చు తగ్గులు నాడు ”
మచ్చుమాసీ పోయె ”
బుద్ధదేవుడి గొప్ప ”
దమ్మలై వెలిశాయి ”
బుద్ధదేవుడి మాట ”
రాళ్ళెక్కి పలికింది ”
ఆనాటి దేశాన ”
ఆనందమే పొంగె ”

* * *

ఇంకా పాడుతూనే వున్నారు. పగలల్లా అలిసి వుండడం వల్ల అప్పుడే నిద్రపోయాం. ఇలా మొదటి మజిలీ గడిచింది అడివిలో—!

— చిరంజీవి

దేశం కరువుతో మాడుతుంటే-పొలాలుబీడు

భూస్వాముల పీడనకు కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు

రామనాడుజిల్లా రైతుల పోరాటం

రామ్నాడుజిల్లాలోని వత్రసపిల్లా తాగా వరి పండే ప్రాంతం. 40 చెరువుల నీళ్ళతో 15000 ఎకరాల మాగాణి సాగవుతుంది. ఇందులో 5000 ఎకరాలు సౌంతసేద్యం కింద ఉంది. మిగతా 10,000 ఎకరాలూ భూస్వాముల కింద ఉంది. ఈ భూమిని 3000 రైతు కుటుంబాలు కౌలుకు సాగుచేస్తున్నాయి. ఎకరానికి సగటున 6 పొదుల వడ్లు పండుతాయి. (1 పొదిఅంటే 120 మదరాసు పళ్ళు.)

పండిన మొత్తం పంటలో భూస్వాములకు ¾ వంతులు, రైతులకు ¼ వంతులు ఇచ్చే పద్ధతిమీద ఇంతవరకు వ్యవసాయం సాగుతోంది. వ్యవసాయ ఖర్చులన్నీ రైతులే పెట్టుకోవాలి. కనీసం ఎకరాకు వ్యవసాయఖర్చు రు. 73-12-0 అవుతుంది. అంటే దాదాపు 3 పొదుల వడ్ల ఖరీదు. ఇలా రైతులను పీడించడంవల్ల చాలమంది అప్పుల భారంతో క్రుంగిపోతున్నారు.

కిసాన్‌సభ అందరిరైతులను సంఘటితపరిచి యీయేడు ఫిబ్రవరిలో ప్రథమ పోరాటం సాగించింది. అందులో పూర్వంలాగా రైతులకు మూడోవంతు పంటకాకుండా నూటికి 40 వంతులు రైతుకు మిగతా 60 వంతులు భూస్వాములకు అనే పద్ధతికి ఏర్పరచారు. ఇలా తాత్కాలికమైన ఒడంబడిక కుదిరింది. కాని, ఇది రైతులకు పూర్తిగా సంతృప్తికరంకాదు. ఎందుకంటే వ్యవసాయ ఖర్చులు తామే పెట్టుకోవలసి ఉంటుంది. అందుకని చెరిసగం పంటలో పాలుండాలని రెండో రైతుల పోరాటం ప్రారంభమైంది.

మొదటిసారి రైతుల విజయం చూచినప్పటినుండీ భూస్వాములు కిసాన్ సభపై నిప్పులు గ్రక్కుతున్నారు. ఏమైనా రైతులందరూ ఏకంగా నిలబడి 3వ రైతుమహాసభను జూన్ 9వ తేదీ బ్రహ్మాండంగా జరిపారు. 20 వేల మంది రైతులు ఆ సభకు వచ్చారు. ఆసభను విచ్ఛిన్నం చేయాలని భూస్వాములుచేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. కాంగ్రెస్ వాదులుకూడ భూస్వాములకు తోడ్పడ్డారు.

ఈ తగాదాలో పరిష్కర్తగా మంత్రివర్గం ఒక ఆర్. డి. ఓ.ను పంపింది. అతనికి 13-6-46 తేదీని కిసాన్‌సభ ఒక నివేదికను ఇచ్చింది. కాని ఆ ఉద్యోగి ఇంతవరకు ఉలుక్కుండా పలుక్కుండా వున్నాడు. 12-8-46 తేదీన అక్కడకు వచ్చిన మంత్రి భక్తవత్సలం గారికి మరొక మెమోరాండం కిసాన్‌సభ సమర్పించింది.

కాంగ్రెసువాదుల కార్యక్రమం

స్థానిక భూస్వాముల ప్రోత్సాహముతో కిసాన్ కాంగ్రెస్ సభను ఏర్పాటుచేశారు. ఆ సభకు తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షుడు కామరాజ నాడార్, ఇరిగేషన్ మంత్రి భక్తవత్సలం వచ్చి (12-8-46) తీవ్రంగా కమ్యూనిస్టులను కిసాన్‌సభను దూషిస్తూ ఉపన్యసించారు.

దీనితో భూస్వాములకు బాగా ప్రోత్సాహం వచ్చింది. పరే రైతులకు పొలం సాగుకు ఇవ్వడంలేదన్నారు.

ప్రభుత్వానికి, అధికారులకు ఎన్ని సార్లు వ్రాసినా లాభంలేకపోయింది. ఎన్నోఏళ్లగా తాము సాగుచేసిన పొలమంతా బీడు పడి ఉండడం రైతులు సహించ లేకపోయ్యారు. అందులో తీవ్ర క్షామం దేశంలో వ్యాపిస్తున్న రోజుల్లో భూమిని బీడుంచడమా?

రైతులు పొలం సాగుచేసేందుకు ఆగస్టు 15 వ తేదీన ఆరంభించారు. అధికోత్పత్తి కావాలనే ప్రభుత్వపు పోలీసులు రైతులను 447 సెక్షన్‌క్రింద అరెస్టుచేశారు. 17 పోలీస్ ఇన్‌స్పెక్టర్ వచ్చి, భూములు సూచించిన వారినల్లా అరెస్టుచేశారు. 18-8-46 మొత్తం 100 మంది రైతులను అరెస్టు చేసి పోలీసు స్టేషనుకు తీసుకు వెళ్ళారు. భూముల దగ్గర ఎదురు తోలుకొనివచ్చిన బిడ్లను పోలీసు స్టేషన్‌కు తీసుకొని పోయినారు.

దాదాపు 2000 మంది రైతులు పోలీసు స్టేషనుకు నడిచారు. "అరెస్టుచేసిన వారిని వదలండి, లేదా మమ్మల్నందరినీ అరెస్టు చేయండి" అన్నారు కాని తర్వాత 20 మందిని అరెస్టు చేశారు. పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు వచ్చి రైతులను పిలిపించాడు. వారు ఏమన్నా కిసాన్‌సభ నాయకులతో మాట్లాడమన్నారు. విధిలేక ఆఖరుకు రైతుసభ నాయకులను పిలిచి, త్వరలో పరిష్కారం కుదురుస్తామని, పొలం సాగు చేయడం ఆపమని కోరారు. కాని, కుడువటలోకే వచ్చి, భూస్వాములు పరిష్కారానికి అంగీకరించడం లేదని చెప్పారు. అరెస్టు చేసిన 20 మందిని నేటవరకూ జామీనుపై వదిలారు. రైతుల పోరాటం ఇంకా సాగుతూనే ఉంది.

విచ్ఛిన్నకారుల ప్రయత్నాలు

భూస్వాములు పోలీసులు ఏకమయ్యారు. ఈ రైతులపై తప్పుడు కేసులు పెట్టాలని ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెసువాదులు రైతులకు, భూస్వాములకు సమాధానం కుదురుస్తామని ఒక పరిష్కార సంఘాన్ని తమంత తామే నియమించారు. ఇందులో ఒక్క కిసాన్‌సభ నాయకునికి కూడ స్థానంలేదు. రైతులలో విభేదాలు కల్పించాలన్నవారి ప్రయత్నం భగ్నమైంది.

నేటి కరువుకాటకాలలో భూమిని బీడు పెట్టడం అక్రమం. వెంటనే రైతులను విడుదలచేసి, పొలం సాగు చేయించడం కాంగ్రెసుమంత్రుల విధి.

గుంటూరు కార్మిక నాయకులైన కట్టయ్య, నరసింహారావు, నాగయ్య, తిరుపతయ్య గార్లను తక్షణం విడుదల చేయవలసిందిగా ఆంధ్రదేశమంతటా బ్రహ్మాండమైన ఆందోళన సాగుతోంది. దప్పుల సుబ్బారావు లాంటి పోలీసు అధికారుల కుట్రలను భగ్నం చేయుటలో కాంగ్రెసు మంత్రివర్గం చూపిస్తున్న నిర్లక్ష్యతను పూర్తిగా ఖండిస్తున్నారు. ప్రజా సేవకులను జైళ్ళ గోడల మధ్య బంధించడం ప్రజా శ్రేయస్సుకు భంగకరమని, కాంగ్రెస్ మంత్రులు ప్రజావాణిని మన్నించవలెననీ ఊరూరా సభలూ, తీర్మానాలూ జరుగుతున్నాయి.

ఈ క్రింది సంస్థలూ, సభలూ మద్రాసు ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించాయి.

కృష్ణజిల్లా చేనేతపారిశ్రామిక సంఘం తూర్పుగోదావరిజిల్లా చేనేత పారిశ్రామిక సంఘం; దివితాలూకా చేనేత పారిశ్రామిక సంఘం.

బందరుపట్టణ చేనేత పారిశ్రామిక సంఘం తిరువూరు తాలూకా రైతుసంఘం, భీమవరం తాలూకారైతుసంఘం నర్సాపురం విద్యార్థులు, చించినాడకమ్యూనిస్టుకమిటీ చించినాడ వ్యవసాయకూలీసంఘం, చించినాడయువజన సంఘం పెదసనగల్లు కమ్యూనిస్టుకమిటి తాడేపల్లిగూడెం డివిజన్ ఫ్యాక్టరీ లేబర్ యూనియన్.

— ఆత్మకూరు తాలూకా రైతుసంఘం.
— చిగురుపేట గ్రామ రైతుసంఘం.
— రాయవరం పారిశ్రామిక సంఘం,
— పెదపాలెం, మంత్రిపాలెం, తల్లు

కొనుదుపాలెం, భీమవరం, మాచవరం, పెనుగొండ, పెతన, పెందుర్రు, సిద్ధాంతం, ఓలేరు, జగ్గయ్యపేట, కంకటం, చక్రాకిలేరు, పెద్దపలుపుల, బుచ్చయ్యగారిపల్లె, చేకూరపాడు, బొద్దపాడు, కరువది, మండపేట, బ్రాహ్మణకోడూరు గ్రామాల్లో జరిగిన బహిరంగసభలు.

ప్రజాందోళనను ప్రజామంత్రులుపాటించరా?

కైకలూరు తాలూకా కమ్యూనిస్టు కమిటీ, తాలూకా రైతుసంఘం, వ్యవసాయ కూలీసంఘం, పట్టణ విద్యార్థిసంఘం.

మోతుగుండం గ్రామ రైతుసంఘం.

తుళ్లూరు కమ్యూనిస్టు కమిటీ, రైతుసంఘం, యువజనసంఘం, మహిళాసంఘం.

పోలవరం చేనేత కార్మికసంఘం.

పెందుర్రు గ్రామ రైతుసంఘం.

గుత్తికొండ రామిరెడ్డిగారు, పరస.

మహజర్లు

ఈ క్రింది గ్రామాల నుంచి మహజర్లు పంపారు :—

కృష్ణా జిల్లా

	సంతకాలతో
చంద్రగూడెంనుంచి	200
బొర్రగూడెం	90
కమ్మవారిపాలెం.	83
లింగాలపాడు	58
తక్కెళ్ళపాడు	32
నందిగామ విద్యార్థులు	155
పెదసనగల్లు	184
చెర్వుకొమ్ముపాలెం	86
వెనగపాడు	50
చింతలపాడు	107
పెనమలూరు	200
పోరంకి	200
మంత్రిపాలెం	50
పోలవరం, పెందుర్రు, లేళ్ళగరువు, కంకటావ, చిట్టిగూడూరు, కప్పలదొడ్డి గ్రామాలనుంచి	500

గుంటూరు జిల్లా

	సంతకాలు
చినపాలెం	100
వల్లపాడు	100
ఓలేరు	150
నేలపాడు	200
తుళ్ళూరు	300
దొండపాడు	200
కొణిజర్ల	62
నెమలి	83
మేదికొండూరు	298
మాదల	105
గణపవరం	37
ఈటుకూరు	92
అపులవారిపాలెం	76
నెమలికల్లు	73
పణిదం	111
పెదకూరపాడు, పెదమక్కెన, పరసతాళ్ళూరు, పిరంగిపురం	757

అనంతపురం జిల్లా

లింగారెడ్డిపల్లి, గూనిపల్లె, సిద్ధారాంపురం, కప్పలబండ, పెదబల్లి, లోచర్ల, మరుకుంటపల్లె, తల్లిమర్ల, బుక్కపట్నం గరకవారిపల్లె గ్రామాలలో సభలు జరిగాయి. మహజర్లు పంపించారు.

	సంతకాలు
మదనపల్లి	100
కందులాపురం	40
యర్రగుంట్ల	150
కవిటం	50

చెలిగ్రామములు

యీ క్రింది సంఘాలవారు చెలిగ్రాములు పంపారు :—

బందరుతాలూకా చేనేత పారిశ్రామికసంఘం, రైతుసంఘం, తాలూకా కమ్యూనిస్టు కమిటీ, పట్టణకమ్యూనిస్టుకమిటీ, పట్టణ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్.

డిఫెన్సునిధి

నేలపాడులో జరిగిన బహిరంగసభలో డిఫెన్సునిధికై రు. 64-8-0 లు వసూలు అయింది.

పెద్దవసపుల గ్రామంలో రు. 8 లు వసూలైంది.

ఈ పోలీసురాజ్యాన్ని రక్త... ...పాతాన్ని వెంటనే ఆపాలి!

నిర్బంధవిధానం ప్రజామంత్రివర్గం అవ... ...లంబించవలసిన మార్గంకాదు

అరెస్టులు, లాఠీఛార్జీలు, పోలీసు కాల్పులు, నిషేధపు ఉత్తరువులు, 144వ సెక్షన్లు, రక్తపాతం, పోలీసురాజ్యం - ఇదీ నేటి మద్రాసురాష్ట్ర దృశ్యం. ఆంధ్ర పట్టణాల్లోగాని తమిళనాడు ప్రధానకేంద్రా లలోగాని, మలబారులోగాని ఎక్కడ చూచినా ఘోర నిర్బంధవిధానం।

చివరికి మద్రాసుప్రభుత్వ నిర్బంధపు కత్తి భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సభ్యుడు నంబూద్రిపాద్‌గారిమీద గూడా పడింది. నంబూద్రిపాద్‌గారు ఆయన సహచరులు మలబార్ ప్రజానాయకులైన ఎ. కె. గోపాలన్, నారాయణ నాయక్ మహమ్మద్ ఇషాక్‌గార్లు అరెస్టు చేయబడ్డారు.

మద్రాసు విషయం చెప్పనే అక్కర లేదు. 2 వారాలనుంచి పూర్తిగా సిటీ అంతా పోలీసు జులుమ్‌క్రింద ఉంది. మంచి జీవితపరిస్థితులను అరించి సమ్మె పోరాటానికి దిగిన 70 ఏళ్ళ వీర ఆంధ్ర

సంబంధించిన వార్తలేవీ కించిత్తుగూడా ప్రకటించడానికి వీలులేదని నిషేధపు ఉత్తరువుగూడా జారీచేయబడింది.

144వ సెక్షను ప్రధానపట్టణాలన్నిటిలో ప్రత్యక్షమవుతుంది. వాక్‌స్వాతంత్ర్యం, పత్రికాస్వాతంత్ర్యం అన్ని హక్కులు పోలీసు రాజ్యంక్రింద క్రమేణా మంటకలిసే పరిస్థితి ఏర్పడు తోంది.

ఇదంతా చూస్తుంటే మద్రాసుప్రభుత్వ వైఖరి నానాటికి నృతిమించి రాగానపడు తున్నట్లు స్పష్టమవుతుంది. ప్రభుత్వోద్యోగులు, పోలీసులు యథేచ్ఛగా తమసహజ యానంలో నిరంకుశ పాలనసాగిస్తున్నారనే సత్యాన్ని ఎవరూ కాదనలేరు.

కాని కాంగ్రెసు మంత్రివర్గానికి ఒక సూటిప్రశ్న వేస్తున్నాను. యుద్ధానంతరం గూడా భారతదేశంమీద బ్రిటిష్ ప్రభువుల పెత్తనం చలాయించాలని సాగిస్తున్న సామ్రాజ్యవాద కుట్రలకు వ్యతిరేకంగానూ, ముదిరిన ఆర్థిక సంక్షోభ ఫలితంగాను పేద కార్మిక ప్రజలు యూరపియన్ పెట్టుబడిదార్లకు, దొంగవ్యాపారస్తులకు వ్యతిరేకంగానూ నిలబడి, కనీస జీవితఅవసరాలకు న్యాయమైనపోరాటం సాగిస్తున్నారు. ఈ స్వాతంత్ర్య ప్రజా పోరాటాలను కాంగ్రెసు మంత్రులు పెంపొందించి భారతదేశ ప్రజలను రక్షించి ముందుకునడపటమా? లేక యూరపియన్ పెట్టుబడిదార్లకు ధనికవర్గానికి బ్రిటిష్ ప్రభువులకు తలఒగ్గి న్యాయమైన ప్రజా స్వాతంత్ర్య పోరాటాలను నాశనం గావించుటకై పోలీసులకు, మిలటరీకి యజమానులకు చేయూత ఇవ్వడమా? ఏది ప్రజామంత్రివర్గకర్తవ్యం?

సత్సంప్రదాయాలను కాపాడవలసిన బాధ్యతగల మంత్రివర్గం నిరంకుశ పద్ధతికే దిగింది మద్రాసు రాష్ట్రంలో. ఫలి తాలు చూస్తునే ఉన్నాం. ప్రభుత్వ ఉద్యోగులదే పైచెయ్యి పోలీసురాజ్యం, రక్తపాతం....

నిర్బంధవిధానం కాదు నివారణమార్గం

పేదకార్మిక ప్రజలకోర్కెలు న్యాయమైనవని అంగీకరించే మంత్రులు, వారి కోర్కెలనుదీర్చి ప్రజా జీవితాభ్యుదయానికి అవసరమైన కొత్త ఆదాయ ప్లానులు, నూతన వ్యవసాయక పారిశ్రామిక ప్లానులతో ముందుకు వెళ్ళాల్సిన సమయంలో, పోలీసు మిలటరీసహాయంతో నిర్బంధవిధానానికి దిగితే సమస్యలు తీరకపోగా పరిస్థితులు మరింత విషమిస్తాయి. నిర్బంధ విధానం నివారణ మార్గం ఎప్పటికీకాదు.

భారతావని అంతటా, కార్మికవర్గం లోనేకాదు, ఇతరమధ్యతరగతి ప్రజల్లో కూడాదుర్భర ఆర్థిక పరిస్థితులను ఎదిరించి పోరాడేసంచలనందయలుదేరింది. కరువు ... మాతన...

కంఛంపాటి ... (...)

చైతన్యంతో ... అరాటపడుతున్న ... లతో, నిరంతర ... వేయడం ... చరిత్ర ... స్థితులకు ... పారిశ్రామిక ... భాన్ని తీర్చగల... కొక్కనా ప్రమా...

అలాంటి సన... టించకపోగ... ప్రజాసామాన్యాన్ని ... యూరపియన్ పెట్టు... లాఠీరాజ్యానికి ... ఇదిలే ప్రమాదస్థి... యజమా... రక్ష... ...

...సత్యనారాయణ (...ర్)

...జీవితంకొరకు ...ప్రజలను పాత ప్లాను ...విధానంతో అణచి ...ని గత 6 మాసాల ...కింది. నూతన పరి ...గాధన వ్యవసాయిక ...ప్లానులే ఈ సంక్షో ...గాని మరే మార్గం ...సంలేదు.

...మలేవీ ప్రక ...బాధపడుతున్న పూర్తిగా నిరంకుశ ...బడిదార్లకు అమానుష ...సమర్థపు ఉద్యోగులకు ...ఏర్పడింది.

...లకు కాదు ...కలసింది

తీసుకోండి. సిగ్గువిడిచి సామాన్య యూనియన్ హక్కులమీద దాడి సాగించిన యూరపియన్ రైల్వే కంపెనీ యజమానులకు, మిలటరీ పోలీసుల సహాయాలు మంత్రివర్గం ఇవ్వటం దేనికి? రైల్వే కార్మిక ఉద్యమాన్ని నాశనం గావించుటకేనా?

స్పెన్సర్, ట్రామ్వే, బకింగ్‌హామ్ కర్నాటిక్‌మిల్లు, బిన్నీ, హార్వే, మధుర లోని దేవ్‌దార మొదలైన యూరపియన్ పెట్టుబడిదార్ల కంపెనీల విషయంలో మంత్రివర్గం పోలీసుమద్దతు ఇచ్చి యజమానులకు రక్షణ ఎందుకిస్తోంది? రైనాల్డ్స్‌తో మంత్రివర్గానికి సఖ్యత దేనికి?

150 సంవత్సరాలనుంచి మనదేశ ప్రజల రక్తాన్ని పీల్చి పరిశ్రమలపేరుతో యూరపియనులు చేస్తున్న దోపిడీకి రక్షణయా? లేక దానికి గురిఅయి తిండికి గుడ్డకు సరిపోని కూలితో బాధపడుతున్న భారత కార్మికుల కా... ...రైల్వే సమ్మెను రక్షణ? ప్రజామంత్రివర్గ మార్గం ఏది?

నానాటికి ధనికవర్గానికి తలఒగ్గుతూ ప్రజాప్లానులతో ముందుకు వెళ్ళటానికి జంకుతున్న కాంగ్రెసుమంత్రులు పైగా చపుకబారు ప్రచారపద్ధతులకు పచ్చి అబద్ధాలకు దిగజారేస్థితికూడా ఏర్పడుట విచారకరమైన విషయం.

యథార్థ ఆర్థికసంక్షోభ పరిస్థితులను గుర్తించి సక్రమమైన నివారణ మార్గాలకు పూనుకోవలసిన కాంగ్రెసు మంత్రివర్గం సమ్మెలన్నిటిని కమ్యూనిస్టులు తీసుకు వస్తారని, అశాంతిని రెచ్చగొడు తున్నారని పచ్చి అబద్ధప్రచారానికి పూను కుంటోంది. కమ్యూనిస్టు వ్యతిరేకతను రెచ్చగొడితే అంతా అణిగిపోతుందని

మంత్రులగుడ్డిలెక్క ఏదో సాకుపెట్టి ప్రజాఉద్యమాలను అణచటానికి మంత్రివర్గం పూనుకుంటే అంతకంటె యూరపియన్ పెట్టుబడిదార్లకు బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు కావలసినదేముంది? చిన్నటివరకూ సమ్మెలను ఊరేగింపులను, గర్జించిన - నీ ఉద్యోగస్తులే, ప్రభుత్వసేనలో బాని సలుగా చిన్నటివరకు మెలగిన పోలీసు మిలటరీ పనివాళ్ళే, నీ గ్రామోద్యోగస్తులే సమ్మెలకు దిగటం చూస్తూగూడా ఇంకా ఈ పచ్చి కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారం దేనికి ప్రకాశంగారూ? నిర్బంధవిధానం ద్వారా చరిత్రలో ఏ ప్రజాఉద్యమం ఆణిగిపోయింది? బ్రిటిష్ ప్రభుత్వం కాంగ్రెసును అణచగల్గిందా? ఆ చారిత్రక సత్యాన్ని రుజువుచేసే పాఠాలను మరచి కమ్యూనిస్టు ఉద్యమాన్ని అణచ

కమ్యూనిస్టులు న్యాయమైన ప్రజా పోరాటాలన్నిటికి తమ ప్రాణాలు ... బలపర్చటానికి ... జంకరు, ... రెచ్చగొట్టే పట్టాభి పద్ధతి ... నిస్టులది కాదు. యుద్ధానంతర ... సంక్షోభంలో పెల్లుబలై ... ప్రజాపోరాటాలను పోలీసులఅరా... గురిగానీయకుండా సరియైన మా... నడుపుటకు కమ్యూనిస్టులు ముం... వస్తున్నారు. పరిష్కారానికై ... ఆర్థిక ప్లానులనుకూడా వివరాల... సూచిస్తారు. వాటిని అమలుచేయ... ప్రజామంత్రివర్గంగా కాంగ్రెసు మంత్రి వర్గం ముందుకు సాగిపొమ్మని కో... రారు. కాని ప్రజాప్లానులను సూచించ దమే అపరాధంగా వుంది వారిదృష్టి...

దేశభక్తులందరి కర్తవ్యం

కరువుతోపాటు రాష్ట్రంలో పరి...



సైదాపేటలో పోలీసు లాఠీలకు బలిఅయిన 70 ఏళ్ళ ఆంధ్ర కార్మిక స్త్రీ అంకమ్మ.

కార్మికస్త్రీ, అంకమ్మ ప్రాణాలనే పోలీసు లాఠీలు బలిగొన్నాయి. అంతటితో లాఠీల దాహం తీరలేదు. మళ్ళీ రక్తపాతం. మద్రాసులో, మధురలో, తిరుచునాపల్లిలో బెజవాడలో, ఏలూరులో.......

పౌరసత్వ హక్కులమాట

విపరీతమేమంటే, ఇదంతా ప్రజలచే ఎన్నుకోబడిన కాంగ్రెసు మంత్రివర్గం క్రిందనే జరుగుతోంది! అందుకే ఆశ్చర్యం ఎక్కువవుతోంది దేశభక్తులందరిలో గూడా!

పౌరసత్వ హక్కులుగూడా క్రమేణా మంటకలుస్తున్నాయి.

మలబార్ కమ్యూనిస్టు పత్రికా కార్యాలయాన్ని పోలీసులు ముట్టడించి నట్లు వార్త. మాప్లారైతుల వీరోచిత స్వాతంత్ర్యపోరాట దినోత్సవాన్ని జరిపి స్వాతంత్ర్యజ్యోతిని కాపాడమని ప్రజలకు అపత్రిక విజ్ఞప్తిచేసింది. ఆ విజ్ఞప్తికి జవాబుగానే ఈ నిర్బంధవిధానమంతా! మోప్లారైతుల పోరాటానికి

స్వాతంత్ర్య పోరాట సాంప్రదాయాలకే విరుద్ధం

కరువుకాటకాలకుతోడు పోలీసు రాజ్యంగూడా తలఎత్తితే రాష్ట్ర ప్రజా జీవిత పరిస్థితులు ఎలా విషమించేది ప్రతివారికి తెలుసు. వున్నది ప్రజామంత్రివర్గం గనుక, రాష్ట్రాన్ని ఈ విషమ పరిస్థితులనుంచి, నిర్బంధవిధానంనుంచి తప్పించుటకై మంత్రివర్గంమీద అన్ని పక్షాల ఐక్యఆందోళన పనిచేయగలదనీ, ఆశ ఉండటము సహజం.

సమ్మెపోరాటాలద్వారా అశాంతి చెలరేగితే శాంతిభద్రతలను కాపాడే బాధ్యత మంత్రివర్గంమీద ఉన్నదని ప్రకాశం ప్రకటనలు చేస్తున్నాడు శాంతిభద్రతలనుకాపాడుటకై "నేను నా మంత్రులు తగిన చర్యలన్నీ తీసుకుంటామని" మద్రాసు యూరపియన్ గవర్నరు ప్రకటన. ఈ ప్రకటనలన్నిటి ఫలితమే నేటి పోలీసు, మిలిటరీరాజ్యం.

కార్మికులపై కాల్పులు; స్త్రీల...పై చేతిబాంబులు

మధురలో రౌడీలకు పోలీసు...ల రక్షణ

ఎం. ఆర్. వెంకట్రామ...న్

(తమిళనాడ్ కమ్యూనిస్టు కమిటీ, కార్య...ర్శి)

మధురలో హార్వీబట్టలమిల్లులున్నాయి దోక్ అనే బ్రిటిష్ షాహుకారు వాటి యజమాని కార్మికులకూ - యజమానికీ మధ్య ఇటీవల ఏర్పడిన తగాదా పరిష్కారానికి మద్రాసు ప్రభుత్వం ఒక అడ్జూడికేటరును నియమించింది.

ఆగష్టు 18 వ తేదీని కొంత విచారణ జరిగింది. ఇవేళ ఆదివారం. ఆదివారం నాడు ఎవరూ గుంపులుగా కోర్టు ఆవరణలో ఉండకూడదని ఉత్తరువులున్నాయి. వాటిననుసరించి కార్మికులెవరూ అక్కడికి రాలేదు. కాని, యజమానుల అడుగులకు మడుగులొత్తే నాయుడు అనుచరులైన 150 మంది రౌడీలు కత్తులు, లాఠీలు ధరించి కోర్టుఆవరణలో ప్రవేశించారు. విచారణ పూర్తిఅయాక కార్మిక ప్రతినిధి కామ్రేడ్ పి. రామమూర్తి బయటకు వచ్చీరావడంతోనే, రౌడీలు అతనిమీదికి వచ్చారు. కామ్రేడ్ రామమూర్తి, మరోముగ్గురు కామ్రేడ్సు పి. టి. రాజన్‌గారి సహాయముతో, కొట్లాట జరక్కుండా చేశారు. కామ్రేడ్ రామమూర్తిని పి. టి. రాజన్ తన కారులో ఎక్కించుకొని, వెళ్ళిపోయారు.

22 వ తేదీ వాయిదానాడుకూడా 200 మంది రౌడీలు కోర్టు ఆవరణలో ప్రవేశించారు. మధ్యాహ్నం 11 గంటలకు విచారణ పూర్తిఅయింది. వెంటనే కామ్రేడ్ రామమూర్తి తన అనుచరులతో ఒక జట్కా ఎక్కబోతూంటే, లాఠీలు-కత్తులు ధరించిన ఆ 200 మంది రౌడీలు బండిని చుట్టుముట్టారు.

రౌడీలకు పోలీసుల రక్షణ

ఇలా జరుగుతుందని ముందే గ్రహించి, కార్మికనాయకులు 9 గంటలకు జిల్లాపోలీసు సూపరెంటుకు ఫోను చేశారు. కాని 11 గంటలకు కూడా, పోలీసులురాలేదు. పరిస్థితి ప్రమాదకరంగా పరిణమిస్తూండడం చూచి 150 మంది యూనియన్ కార్మికులు ముందు కొచ్చారు. ముందు రౌడీలనుతరిమివేసి, తమ నాయకుని రక్షించారు. కామ్రేడ్ రామమూర్తి బండిఎక్కి వెళ్ళిపోయాడు.



ఈ ఘటన జరిగినవెంటనే, పోలీసుదు హాజరయారు. పోలీసు సూపరెంటుకూడా వారిలో ఉన్నాడు. కోర్టు ఆవరణలో తలదాచుకున్న 200 మంది సాయుధ రౌడీలను ఈ పోలీసులు ప్రధానవీధులగుండా 2 మైళ్ళ దూరంలో ఉన్న హార్వే మిల్లులకు తీసుకెళ్ళి దిగబెట్టారు! త్రోవపొడుగునా రౌడీలు "రామమూర్తి నశించాలి! కమ్యూనిస్టు పార్టీ నశించాలి!" మొదలైన నినాదాలు ...

...చేసుకుంటూ వెళ... ...పేటలో కార్మిక... ...దాడిచేయాలని... ...విరోధించలేదు. ...మరునాటి... ...అనే కార్మికుని... ...పారిపోయి... ...23 తేదీని... ...మైంది, దొ... ...యాడు. పో... జరిగింది.



...సు. మణినగరంఅనే ...పతనమందిరంమీద ...టివారు. పోలీసులు

...ఖ్యం మరియప్పన్ ...డీలు కత్తితో పొడిచి

...విచారణ ప్రారంభ ...స్వయంగా హాజర ...దిస్తు విపరీతంగా ...న జరిగిన ఘట

నతో, పోలీసులు శాంతిని కాపాడుతారనే విశ్వాసం కార్మికులకు నశించింది. తమ నాయకుని రక్షించుకోవటంకోసం, కోర్టు ఆవరణయెదుట చాలామంది కార్మికులు గుమిగూడారు. మామూలుగానే 300 మంది రౌడీలు లాఠీలతోను, కత్తులతోను, వచ్చి గేటులోకూచున్నారు.

రౌడీలకు ముందు వెనుక పోలీసు లారీలు

11 గంటలకు విచారణ పూర్తికాగానే, పోలీసులువచ్చి, అందరినీ వెంటనే వెళ్ళిపొమ్మని ఉత్తరువుచేశారు. మొదట రౌడీలవద్దనున్న లాఠీలు-కత్తులు లాక్కోవలసిందని కార్మికులు అడిగారు పోలీసులు నిరాకరించారు.

రౌడీలు ముఖ్యవీధులలో మార్చివేసుకుంటూ, హార్వీమిల్లులకు వెళ్ళారు, ముందు, వెనుక పోలీసు లారీలు వారికి రక్షణ యిచ్చాయి.

రౌడీలు మిల్లుగేట్లవద్దకు రాగానే, వచ్చిబూతులు తిడుతూ నినాదాలుప్రారంభించారు. వెంటనే కార్మికులక్కడికొచ్చారు. రౌడీలకు ఉచితరీతిని బుద్ధి చెప్పి పంపారు. రౌడీలు తోకముడిచి, హార్వీమిల్లులలో దూకారు.

బయట గుమిగూడిన కార్మికుల్నీ, పోలీసులు తరమడం ప్రారంభించారు. వందలాది స్త్రీలు పోలీసుల కెదురుగా నిలబడి, "రౌడీలనెందుకు స్వేచ్ఛగా విడిచిపెడుతున్నారు? అమాయకులైన



మద్రాసు శాసనసభా భవనంవద్ద కార్మికులపై పోలీసు లాఠీచార్జీ చేస్తున్న దృశ్యం.

మా భర్తలను, పిల్లలను ఎందుకు కొడతారు?" అని ప్రశ్నించారు. పోలీసులు జవాబు చెప్పలేక, వెళ్ళిపోయారు. 24 వ తేదీ ప్రశాంతంగా జరిగిపోయింది. కాని పట్టణంలో 144 వ సెక్షను జారీచేశారు.

ఉత్తరువులు లేకుండా తుపాకులు కాల్చారు

25వ తేదీ ఆదివారంమిల్లుకు సెలవు. రౌడీలు మణినగరంమీద, అలగరడిమీద పొన్నగరంమీద (కార్మికపేటలో) దాడి చేయడానికి సన్నాహాలు చేశారు. పోలీసు బందోబస్తుకు లోటులేదు. జట్కా రామయ్య అనే అతడు సైకిలుమీద పొన్నగరంనుంచి అలగిరిడి వెళ్తూంటే, రౌడీలు అతనిమీదపడి, ... 100 లతో ఉన్న మనీపర్సును, సైకిలును ఎత్తుకు పోయారు. అలగరడి కార్మికులు తమ కామ్రేడ్‌ని రక్షించడంకోసం పరుగెత్తారు. ఘర్షణ జరిగింది. రౌడీలు కాలికి

(మిగతా 10 వ పేజీలో)

దానికి దిగితే ఆర్థిక పరిస్థితులు చక్కబడకపోగా ఫలితాలు వ్యతిరేకంకాగలవు.

జాతీయ పత్రికల అబద్ధప్రచారం

జాతీయ పత్రికలనిపిల్చుకునే హిందూ ఎక్స్‌ప్రెస్, ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభఅన్నీ కమ్యూనిస్టు వ్యతిరేకతను బహిరంగంగా వెళ్ళకక్కుతున్నాయి. సిగ్గువిడచి యజమానుల విధానాన్ని బలపర్చుతున్నాయి. ప్రజావార్తలకు చోటులేదు. సమాజానికి ప్రమాదకరమని కమ్యూనిస్టులమీద ప్రజలను రెచ్చగొట్టాలని చూస్తున్నాడు బూటకపు అహింసా సిద్ధాంతి పట్టాభి.

పోలీసు; మిలిటరీలతో దౌర్జన్యాలకు దిగుతున్న యీ అహింసామూర్తులైన కాంగ్రెసు సోదరులు కొందరు గ్రుడ్డిగా సోదర కమ్యూనిస్టులమీద ప్రజలను రెచ్చగొట్టాలని అహోరాత్రాలు ప్రయత్నిస్తున్నా... ఆర్థిక పరిస్థితులు చక్కబడుటలేదు. పైగా విషమిస్తున్నాయి. కారణం కమ్యూనిస్టు వ్యతిరేకత కాదు విచారణమార్గం.

...గించిన పోలీసు రాజ్యాన్ని గురించి తీవ్రంగా ఆలోచించుట దేశభక్తులందరి కర్తవ్యం. "ప్రభుత్వోద్యోగులయొక్క, పోలీసులయొక్క రాజ్యాన్ని వెంటనే ఆపాలి" అని ఐక్యకంఠంతో దేశభక్తులందరూ మంత్రివర్గం మీద వత్తిడి తీసుకురావాలి. యూరోపియన్ కంపెనీ యజమానుల విషకౌగిలినుంచి మంత్రివర్గాన్ని బయటపడవేసి, నిర్బంధవిధానాన్ని, పచ్చి అబద్ధప్రచారాలను మాని సరియైన ఆర్థికప్లానులద్వారా మంత్రివర్గం నిజమైన ప్రజామంత్రివర్గంగా పని చేసేలా చేసే బాధ్యత రాష్ట్రప్రజాభ్యుదయాన్ని కోరే దేశభక్తులందరి మీదఉంది. కాంగ్రెసు సోదరులు, లీగుసోదరులు, కమ్యూనిస్టులు అందరూ కలిసి రాష్ట్రప్రజాజీవితాన్ని పునరుద్ధరించటమే గాక స్వతంత్ర్యపోరాటసాంప్రదాయాలను రక్షించి బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య జ్యోతిని వెలిగించుటకై ఐక్యకృషికి పూనుకోవలి. ఈ ఐక్యకృషిలో ముందుండి ప్రతికమ్యూనిస్టు పనిచేస్తాడు.

వివిధ దేశాలలో కమ్యూనిస్టుపార్టీ

(13 వ పేజీ తరువాయి)

బ్రిటన్ తన వలసదేశాల్లో సామ్రాజ్యవాద పెత్తనాన్ని చిరస్థాయి చేసుకోవాలని నానా పన్నాగాలు సాగిస్తూంది. వీటిని ఎదుర్కొంటున్నది కమ్యూనిస్టు పార్టీలే.

1939 లో భారత కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వం 1,500. ఈనాడు సభ్యత్వం 60 వేలు. మలయాలో కమ్యూనిస్టుపార్టీ కార్మికవర్గ నాయకత్వంనుంచి, ప్రజానాయక సంస్థగా అభివృద్ధిపొందుతూంది.

పడమటిఆసియాలోను, ఆరబ్బు దేశాల్లోను కమ్యూనిస్టులు తీవ్ర నిర్బంధాల నెదుర్కొంటూ కార్మికోద్యమాలను నిర్మిస్తున్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదంపై తిరుగుబాటుకు ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తున్నారు.

దక్షిణ అమెరికా

దక్షిణ అమెరికాదేశాల్లో యునైటెడ్ స్టేట్సు పెత్తనాన్ని ఎదుర్కోవలసినవని మొదటినుంచీ ఆందోళన చేసింది కమ్యూనిస్టులే. యుద్ధానంతరం కమ్యూనిస్టుపార్టీలు ఎంతో బలపడ్డాయి. బ్రెజిల్‌లో పార్టీ 1945 లోనే చట్టసమ్మతమయింది. అప్పటికి సభ్యత్వం 4,500. ఈనాడు 1½ లక్షలు. దక్షిణ అమెరికాలో మొత్తం సుమారు ఏడులక్షలు.

బ్రిటన్, అధినివేశదేశాలూ, యునైటెడ్ స్టేట్సుఆఫ్ అమెరికాల్లో కమ్యూనిస్టుపార్టీలు అంతబలంగా లేకపోయినా, దినదినాభివృద్ధి పొందుతున్నాయి. బ్రిటన్‌లో లేబరుప్రభుత్వపు బండారం బయటపడుతున్న కొద్దీ కమ్యూనిస్టు పార్టీ బలం పెరుగుతూంది.

అజేయము

కేవలంగా 88 ఏళ్ళక్రితం "యూరప్ పాలకవర్గాలకు ఒక పీడకలం" గా మాత్రమే ఉండిన కమ్యూనిస్టు ఉద్యమం, ఈనాడు ప్రజాతంత్ర శక్తులపై ప్రపంచ పునర్నిర్మాణంలో ప్రధాన పాత్ర నిర్వహిస్తుంది. 1917 లో ఒక్క సోవియటు యూనియన్‌లో మాత్రమే, అదీ 80 వేల సభ్యత్వంతో మాత్రమే, కమ్యూనిస్టుపార్టీ ఉంది. ఈనాడు ప్రపంచంలో అన్ని దేశాల్లోనూ కమ్యూనిస్టు పార్టీలున్నాయి. మొత్తం సభ్యత్వం రెండు కోట్లకు పెరిగింది. ప్రపంచం మొత్తం జన సంఖ్య 240 కోట్లు. అంటే ప్రతి వంద మనుష్యులకు ఒక కమ్యూనిస్టు.

మానవజాతి చరిత్రలో, కని విని ఎరుగని హింసాకాండ నెదుర్కొంటూ ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం ఈ అభివృద్ధిని సాధించింది. ఒక్క ఫ్రాన్సులోనే హిట్లరు ఆక్రమణ సమయంలో 75 వేల కమ్యూనిస్టులను చిత్రవధ చేశాడంటే, ప్రపంచం మొత్తం మీద కమ్యూనిస్టు ఉద్యమం ఎంత కష్టనష్టాల నెదుర్కొందో ఊహించవచ్చు. అయినప్పటికీ, అనర్థదాయకమైన పాతవ్యవస్థను నిర్మూలించి, లోక కళ్యాణప్రదమైన నూతన ప్రపంచాన్ని నిర్మించ దీక్షపూనిన కమ్యూనిస్టు ఉద్యమాన్ని అణచడం ఎవ్వరికీసాధ్యంకాలేదు.

ఈనాడు సామ్రాజ్యవాదులు, ధనికవాద వర్గాలు, కమ్యూనిజాన్ని రూపుమాపగలమనీ, దాని నాయకత్వాన సాగుతున్న ప్రజా ఉద్యమాలను అణగద్రొక్కగలమనీ వెర్రికలలు కంటున్నారు. మునుపెన్నడూ లేనంత అపర్థ ప్రచారం సాగిస్తున్నారు.

కాని, గత వంద సంవత్సరాల చరిత్ర చాటుతున్న దేమిటి? కమ్యూనిస్టు ఉద్యమం అజేయము. దానిని నాశనం చేయగలమనుకోవడం పిచ్చిభ్రమ. దానిని ధ్వంసంచేస్తామంటూ బయలుదేరిన వారే చివరకు ధ్వంసమయారు. కాలదోషం పట్టిన ధనికవాద వ్యవస్థ సర్వనాశనమయి, కమ్యూనిస్టునాయకత్వాన మానవ పోషకమైన వ్యవస్థ నిర్మాణం కావలసిందే. దాని నెవ్వరూ ఆపలేరు.

(పీపుల్సు ఏజ్ నుండి)

కృష్ణానది ఆనకట్ట పట్టర్లు పెద్దవిచేయాలి

పబ్లిక్ వర్క్సు శాఖామంత్రికి రాష్ట్ర రైతుసంఘ మెమోరాండం

బెజవాడ, ఆగస్టు 28

పబ్లిక్‌వర్క్సు శాఖా మంత్రి భక్తవత్సలంగారు నిన్న బెజవాడ వచ్చినప్పుడు రాష్ట్రంలోని నీటి వనరులను గురించి వెంటనే నిర్మించవలసిన మేజర్, మైనర్ ప్రాజెక్టులను గూర్చి ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం తరఫున శ్రీ ముక్కామల నాగభూషణంగారు, (అధ్యక్షులు) శ్రీ నండూరి ప్రసాదరావుగారు, (ప్రధాన కార్యదర్శి) వై. వి. కృష్ణారావుగారు (కార్యవర్గ సభ్యులు) ఒక మెమోరాండం యిచ్చారు. ప్రజా మంత్రివర్గం రాష్ట్రంలోగల అన్ని మేజర్, మైనర్ ప్రాజెక్టులను వెన్వెంటనే ప్రారంభించాలనీ, ఇందుకు కావలసిన డబ్బును రివెన్యూ రిజర్వు ఫండునుండి కొంత, అప్పులమూలకంగా కొంత సేకరించవచ్చుననీ ఈ విధంగా చేసినప్పుడే రాష్ట్రమును ఆహార పదార్థాలలో స్వయంపోషకంగా చేయగలమనీ తెల్పారు. తుంగభద్రా ప్రాజెక్టుతో పాటు ఎగువ, మధ్య, దిగువ పెన్నార్ ప్రాజెక్టులను, సోమశిల ప్రాజెక్టును నిర్మించినప్పుడే రాయలసీమ జిల్లాలకు కరువు భయం పోతుందనీ, బలిపల్లి, సంగమేశ్వరం ప్రాజెక్టులను గూర్చి పరిశోధనలు తక్షణం జరగాలనీ సూచించారు. కృష్ణా ఆనకట్ట తలుపుల ఎత్తును ఇంకా 2 అడుగులు పెంచాలనీ, అప్పుడే గుంటూరు, కృష్ణాజిల్లా డెల్టా భూములకు నీటిసప్లయి పుష్కలంగా వుంటుందనీ తెల్పారు. వినుకొండ, నర్సరావుపేట తాలూకాలకు సంబంధించిన కంభ్లేరు, కృగుబండ, మేళ్ళవాగు మొదలగు ప్రాజెక్టుల నిర్మాణం వెంటనే జరగాలనీ కోరారు. అనుమల్లంక, బుడమేరు ప్రాజెక్టుల నిర్మాణావశ్యకతనూ వివరించారు.

అన్ని విషయాలు సావధానంగా చూస్తాననీ, ప్రాజెక్టుల నిర్మాణం తక్షణం జరగాలనే మంత్రివర్గ ఉద్దేశ్యమని భక్తవత్సలంగారు జవాబిచ్చారు. కృష్ణా ఆనకట్ట తలుపుల ఎత్తు పెంచే విషయం ఆలోచిస్తామనీ, కంభ్లేరు, కృగుబండ, మేళ్ళవాగు ప్రాజెక్టుల నిర్మాణం తప్పక జరుగుతుందనీ చెప్పారు.

ముందు కాశ్మీర ప్రధానిని శిక్షించాలి

(3 వ పేజీ తరువాయి)

కొత్త ప్రధాని ఉద్యోగంలోకి వస్తూనే ప్రజల్ని దూరంచేసుకునే మార్గంలోక్కాడు. ప్రజామంత్రికి కాళ్లూ చేతులూ ఆడకుండా చేశాడు. దానితో ఆయన రాజీనామానిచ్చారు. జాతీయమహాసభకి సంబంధించిన మరొకనికి రహస్యంగా కొంత ముట్టచెప్పి, మహారాజా ఇదివరలో అంగీకరించిన సూత్రాలకే విరుద్ధంగా అతనిని మంత్రి పదవిలో కూర్చోపెట్టాడు.

రాజకీయంగానూ, ఆర్థికంగానూ మార్పులు రావాలనే ప్రజలవాంఛను జాతీయ మహాసభ ఎలుగెత్తి చాటుతోంది. అందుచేత, జాతీయ మహాసభని అణిచివేసి ప్రజా వుద్యమం వూరు పేరు లేకుండా చేసెయ్యాలని ప్రధాన మంత్రి వుద్దేశ్యం.

ఈ విధానం ప్రధాన మంత్రి వుద్యోగంలో ప్రవేశించిననాడే ప్రారంభమయింది. ఆయన మే 20 న ఒక పత్రికా విలేఖరికి చెప్పిన మాటలే ఇందుకు సాక్ష్యం.

"ఇక్కడికి 11 నెలలనుంచి సన్నాహాలు చేసుకున్నాం. ఇప్పుడు సవాలుకి సమాధానం ఇవ్వగలం. సిద్ధంగా వున్నాం. వెనకముందు చూడడం, దయా దాక్షిణ్యాలు చూపడం ఇంక జరగదు. బహు కఠోరంగా వ్యవహరించదలిచాం. అందులో ఏమీ సందేహం లేదు."

నేను వుపన్యాసాలు యివ్వడానికీ, "క్విట్ కాశ్మీర్" నినాదం బయల్దేరడానికీ 11 నెలలకు ముందే. సైనిక సన్నాహాలన్నీ జరిగిపోయాయి. 3 సైనిక దళాల్ని విమానాల్లో కాశ్మీర్ తీసుకొచ్చారు. ఈవిషయంకూడా ప్రధానమంత్రే తెలియపరచాడు. కాశ్మీర్ గవర్నరు చెప్పినమాటలు చూడండి. "పోలీసు, మిలటరీ దళాల సహాయంతో అన్ని ఏర్పాట్లు ముందే చేసుకున్నాం. ఈ 2 కాలాలూ కలిసి పనిచేస్తేనే, ఏమన్నా ప్రయోజనం వుంటుందని మాకు తెలుసు. ఆరెండింటి సమ్మేళన బాగానే పనిచేసింది. పరిణామాలు అనుకూలంగానే వచ్చాయి. అల్లర్లు వ్యాపించకపూర్వమే కఠిన చర్యలు తీసుకోవాలి అని నా నమ్మకం. అది యదార్థమని ధృవపడింది.

అసలు కీలకం

మే 20 తర్వాత జరిగినఘటనలకి ఎవరో ఒకరిద్దరు ఇచ్చిన వుపన్యాసాలూ, ప్రజల నినాదాలూకాదు కారణం. ఈ పదకొండు నెలలుగా చేసిన ఏర్పాట్లు మాత్రమే వాటికి కారణం. కాశ్మీర ప్రభుత్వాధికారులు తాము చేశామని స్పష్టంగా చెబుతున్న విషయాల్ని వదిలేసి, ఒకరి వుపన్యాసంలోని మంచిచెడ్డల సమీక్షకి పూనుకోవడంలో అర్థంలేదు.

ప్రజలపై హింసాకాండ: అవమాన పరంపరలు

మే 20 తర్వాత ప్రధానమంత్రి కఠోర వ్యవహారం బాగా ముదిరింది. ఆడవాళ్ళని అవమానంచేశారు. ప్రజల్ని రోడ్లమీద పాకించారు. గుంజిళ్లు తీయించారు. తల పాగాలతో రోడ్లు తుడిపించారు. పవిత్ర ప్రదేశాల్ని అపవిత్రం చేశారు. ప్రజల్ని భయభ్రాంతుల్ని చేయడానికి వారు చేయని పనిలేదు. కఠోరంగా వ్యవహరించడానికై ప్రధాన మంత్రి పదకొండు నెలలపాటుచేసిన సన్నాహాల పర్యవసానమే ఇదంతా.

'క్విట్ కాశ్మీర్' అనేనినాదమూ, అమృతసర్ ఒడంబడిక రద్దుకావాలనే వాంఛా, మతాన్ని పురస్కరించుకు వచ్చాయనీ, కమ్యూనిస్టుల మూలంగా వచ్చాయనీ, కొందరు నిందలు వేస్తున్నారు. అవన్నీ పచ్చి అబద్ధాలు. మాజాతీయ మహాసభ నికరమైన జాతీయసంస్థ. ఇది అఖిలభారత సంస్థానప్రజా మండలికి అనుబంధ సంస్థ. దాని నిర్ణయాలను అంగీకరించే వారందరికి అనంస్థలో స్థానంవుంది. భారతదేశ స్వాతంత్ర్య సంపాదనకై మా జాతీయ మహాసభ భారత ప్రజలతో కలిసి పనిచేస్తుంది. ప్రజలలో హెచ్చుతగ్గులు మాపి వారు సాంఘికంగానూ, ఆర్థికంగానూ అభివృద్ధి పొందేటందుకు ప్రయత్నిస్తుంది.

మధురలో కాల్పులు

(9 వ పేజీ తరువాయి)

బుద్ధిచెప్పారు. పోలీసులు వెంటనే తుపాకులతో ప్రత్యక్షమై 3 సార్లు అలగరచి ప్రజలపై కాల్చారు. ఒక బాలునికి కాలిమీద పెద్దగాయం తగిలింది. తుపాకులు కాల్చవలసిందని ఏ పోలీసు ఉద్యోగి పోలీసులకు ఉత్తరువులీయలేదు.

ఇండ్లమీద పోలీసుదాడులు స్త్రీలపై చేతిబాంబులు

అంతేకాదు. పోలీసులు కార్మికులయిండ్లమీద దాడులు ప్రారంభించారు. కార్మికస్త్రీలువచ్చి ధైర్యంగా ఎదుర్కొన్నారు. "రౌడీలకు యిలా స్వేచ్ఛ ఎందుకియవలసి వచ్చింది?" అని వారు ప్రశ్నలవర్షం కురిపించారు. కామ్రేడ్ జానకి. మీనా అందరికంటె ముందుండి పోలీసుల్ని ఎదుర్కొని ప్రశ్నలడిగారు. పోలీసులు స్త్రీలమీద ఒక చేతిబాంబు విసిరారు. టియర్‌గ్యాసు వదిలారు. కామ్రేడ్ మీనా చీరెకు నిప్పంటుకొని, కొంత కాలిపోయింది.

[illegible] వారిబంధువులు వచ్చి ఆసుపత్రికి తీసుకెళ్ళారు. వారితో కలిసి కామ్రేడ్ మీనా, జానకికూడా ఆసుపత్రికి వెళ్ళారు. పోలీసులు వారిద్దరినీ ఆసుపత్రిలో అరెస్టు చేశారు.

అరెస్టులు—సోదాలు

26 వ తేదీన పోలీసులు ప్రత్యక్షమై 11 గురు హార్వీమిల్లు కార్మికుల్ని 5గురు రామవిలాస్ కార్మికుల్ని అరెస్టుచేశారు. ఫ్యాక్టరీలో పనిచేస్తుండగా వెళ్ళి వారిని అరెస్టుచేశారు. 8 గురు రైల్వేకార్మికులు కూడా అరెస్టు చేయబడ్డారు. అనేకమందికార్మికుల యిళ్ళను సోదా చేశారు.

దీన్నిబట్టి మధురలో పోలీసులు తమ యిష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్నారనే విషయం స్పష్టమవుతోంది. ఆయుధాలతో విచ్చలవిడిగా రోడ్లమీద తిరిగే రౌడీలను పోలీసులు విరోధించడం పోయి పూర్తిగా ప్రోత్సహిస్తున్నారు. నిరాయుధులైన కార్మికుల్ని తుపాకులతో కాల్చారు. స్త్రీలపై సహితం దౌర్జన్యాలు చేయడానికి జంకలేదు.

మూరపియన్ మిల్లు యజమాని. లోక కార్మికుల్ని అణచడంకోసం రౌడీలను ఉసిగొల్పుతూంటే, కాంగ్రెసు మంత్రివర్గం ఈ దారుణాలకు అనుమతించడం విచారించవలసిన విషయం.

కాంగ్రెసువాదుల్నీ, కాంగ్రెసుమంత్రివర్గాన్నీ నేను కోరేది ఏమిటంటే, కార్మికుల పౌరసత్వహక్కులకు భంగం కలుగకుండా చూడండి. కార్మికోద్యమాన్ని నాశనంచేయ తలపెట్టిన మిల్లు యజమానికీ, వారి రౌడీలకు పోలీసుల సహాయం లభించకుండా చేయండి. వారి బారినుంచి కార్మికుల్ని రక్షించండి.

వరంగల్లు కొట్లాటలు అకస్మాత్తుగా వచ్చినవికావు

మతోన్మాదుల నినాదాలకు కార్మికులు వశపడకూడదు

హైదరాబాదు, ఆగస్టు 31

ఆంధ్రమహాసభ అధ్యక్షులు శ్రీ రావి నారాయణరెడ్డిగారు వరంగల్ సంఘటనల గురించి స్వయంగా విచారణజరిపి తమ అభిప్రాయాలను క్రిందిప్రకటన చేస్తున్నారు:

వరంగల్లు కోటప్రదేశము గత రెండు సంవత్సరములనుండి హిందూ మహమ్మదీయ సంఘర్షణకు గురియగుచూ వచ్చింది. ఇదివరలో రెండుమూడు సామాన్యమైన సంఘర్షణలు జరిగినవి. ఈ ప్రదేశము నందలి హిందూ మహమ్మదీయుల సంబంధాలు ద్వేషపూరితములై యుండెను. స్టేటు కాంగ్రెసుపై నిషేధము తొలగినతర్వాత ప్రతి ఆదివారం ఉదయం ఇచ్చట జాతీయ త్రివర్ణ పతాకోత్సవము జరుపబడుచున్నది. పతాకోత్సవ ఊరేగింపులు గూడ తీయబడినవి.

ఆనాటి ఉదయం

11 ఆగస్టు ఉదయం దాదాపు 8 గంటలకు జాతీయ పతాకోత్సవము ముగించుకొని ఆనర్సి హయగ్రీవాచారిగారు మరియు యితర మేధావీయ కార్యకర్తలు స్థానిక జాతీయ కార్యకర్తలగు శ్రీ రామస్వామిగారింట్లో టీ త్రాగుచున్నారు. శ్రీ రామస్వామిగారు యిప్పుడు స్టేటుకాంగ్రెసు కార్యకర్తలు. ఇంతకు పూర్వము ఆర్యసమాజ కార్యకర్త. దాదాపు 400 మంది ముస్లిములు (వీరిలో అత్యధిక సంఖ్యాకులు ఆజంజాహి కార్మికులు) ఖాసీం షరీఫ్ అను సుప్రసిద్ధ మతాహంకారుని నాయకత్వమున కత్తులు బల్లాలు బాకులు తుపాకులతో సాయుధులై శ్రీ రామస్వామి గారి ఇంటిపైన దాడిచేశారు. రామస్వామి తమ్ముడగు మోగిలిగారు వారింటిముందరనే యుండు బావిపైన యున్నారు. అకారణమైన యీ దాడి నెదుర్కొనుటకు ప్రయత్నము చేశారు. వీరోచితంగా యెదుర్కొని మరణించారు. శ్రీ రామస్వామిగారు బయటికి వచ్చి ఎదిరించారు. తీవ్రంగా గాయపడి స్పృహతప్పి క్రింద పడిపోయినారు. అటు పిమ్మట రామస్వామిగారింటిని చుట్టుముట్టారు. ఇంట్లో చొచ్చుటకు ప్రయత్నించారు. ఇంట్లోకి రాళ్ళురువ్వారు. తుపాకులు కాల్చారు. సాధ్యముకానందున బయటనుండి వెళ్ళిపోయారు. ఇది దాదాపు ఉదయం 9½ గంటలకు జరిగిన సంఘటన.

ఆటుపిదప అరగంటవరకు విచ్చలవిడిగా తిరిగిరి. పతాకోత్సవము జరిగిన ప్రదేశానికి వెళ్ళి పతాకాలను పీకివేసారు. యెందరినో గాయపరచారు. వీరిలో వృద్ధులు కూడ వున్నారు.

రెండవ సంఘటన

రెండవ సంఘటన దాదాపు 11 గంటలకు జరిగింది. ముస్లిము కార్మికులు సెంపుతీసుకొని పోయినారనితెలుసుకొని ఆజంజాహి మిల్లు హిందూ కార్మికులుకూడ మిల్లువదలి 300 మంది 400 సంఖ్యతో వరంగల్లు కోటలోకి వచ్చారు. వీరివద్ద ఆయుధాలేవు. సాయుధులైన ముస్లింలు వీరిపైనకూడ దాడిచేసి ఎంతోమందిని తీవ్రంగా గాయపరిచారు. హిందువులు కూడ రాళ్ళురువ్వారు. కొందరు ముస్లింలుకూడ గాయపడ్డారని తెలియుచున్నది. కాని వారెక్కడున్నారో తెలియదు. అటుపిదప వీరి నాయకుడగు ఖాసీం షరీఫ్‌ను పూలమాలాలంకృతునిగాచేసి వరంగల్లుకోట వీధులలో ఊరేగింపుగా బయలుదేరారు. కాంగ్రెసు ముర్దాబాద్, ఇత్తెహాదుల్ ముస్లిమీన్ జిందాబాద్ అను నినాదాలు మొదటినుండి తుదివరకు ఇవ్వబడినవి.

నైజాం ఆంధ్రమహాసభాధ్యక్షులు శ్రీ రావి నారాయణరెడ్డిగారి ప్రకటన

హిందువులలో గాయపడిన వారిప్పుడు ఆస్పత్రిలో వున్నారు నేనువెళ్ళి వీరిని చూచాను. కత్తులు, బల్లాలు, కర్రలు బాకులతో తీవ్రంగా గాయపడియున్నారు. ఈ సంఘటనలు సామాన్యంగా జరిగే హిందూ మహమ్మదీయ స్వభావముగలవి కావనియు, వీటికి ప్రత్యేక ప్రాముఖ్యముగూడా ఉన్నదనియు నేనభిప్రాయ పడుచున్నాను.

అహంకార పూరితాలు

ఇవి అకస్మాత్తుగా జరిగినవికావు. ప్లాను ప్రకారము నిర్మాణయుతంగా స్థానిక జాతీయ కార్యకర్తలపై గావింపబడినదాడి. దీనివెనుక అభివృద్ధి నిరోధకులగు ముస్లిం మతహంకారము ఉన్నట్లు నేను స్పష్టముగా చెప్పగలను. ఒకవైపు అభివృద్ధి చెందుచున్న స్టేటుకాంగ్రెసుపై దెబ్బతీయుటకు రెండోవైపు కార్మికవుద్యమాన్ని చీల్చి హిందూ, ముస్లిం కార్మికులలో ద్వేషముపెంచి స్థానిక కార్మికవుద్యమాన్ని నాశనంచేయుటకు చాలా చాకచక్యముగా పన్నినకుట్ర అని నాఅభిప్రాయము.

స్థానిక కార్యకర్తలూ బాధ్యులే

ఈ పరిస్థితి ఉద్భవించుటకు స్థానిక జాతీయ కార్యకర్తల బాధ్యతకూడ కొంత ఉన్నదని చెప్పకపోయినచో నేను నిష్పక్షపాతమైన నాకర్తవ్యమును నెరవేర్చినవాడను గాదని అభిప్రాయ పడుచున్నాను. వీరు ఒకవైపు స్టేటుకాంగ్రెసుయందు హృదయపూర్వకంగా హిందూ మహమ్మదీయ ఐక్యతకై కృషిచేయు కమ్యూనిస్టులకు స్థానిక రెండవవైపు అభివృద్ధి నిరోధకులను హిందూమహాసభ అనుయాయులను ఆర్యసమాజమునకు చెందిన హిందూమత దురహంకారులను ఆలింగనము చేసుకొనుచున్నారు. హిందూమహమ్మదీయ ఐక్యతను సంపాదించుటయందు వీరు తమ కర్తవ్యము మరచిపోవుచున్నారు.

దీని భావమేమి?

వరంగల్ కోటయందు, గత రెండు సంవత్సరములనుండి హిందూ మహమ్మదీయ కలహములు చెలరేగుచు మతద్వేషము తీవ్రముగా వున్నప్పుడు వరంగల్ పట్టణమునందెచ్చటను ప్రతి ఆదివారం త్రివర్ణపతాకోత్సవము జరుపక యీ స్థలమందు మాత్రమే జరుపుట యందులదేవుద్దేశమేమిటో నేనూహింపజాలకున్నాను. ఇట్లు చేయుటయందుండు వీరిపౌరసత్వహక్కును నేను ప్రశ్నించుటలేదు. కాని అట్టి పరిస్థితులయందు జాగ్రత్తగావుండుట సమంజసముకాదా?

కార్మికులకు విజ్ఞప్తి

ఈ సందర్భంలో సామాన్య ప్రజలకు కార్మికులకు ముఖ్యముగా ముస్లింకార్మికులకు విజ్ఞప్తిచేయుట నాకర్తవ్యముగా భావించుచున్నాను. వరంగల్‌వంటి సంఘటనలు ఎవరికి లాభదాయకములో అందరూ ఆలోచించాలి. హిందూ కార్మికులు ముస్లింకార్మికులు యీ విధంగా మతాహంకార మతాల మోసములకు గురై ఒకరిగొంతు నొకరు కోసుకొనుటకు సిద్ధపడినచో వారు త్యాగాలుచేసి ఐక్యంగా తమ కష్టాలను పోగొట్టుకొనుటకై నిర్మించిన కార్మికసంఘాల గతియేమికాగలదో వారు బాగా ఆలోచించాలి.

హెచ్చరిక

ముస్లిం మతాహంకార నాయకులు యీ ముస్లిము కూలీలను హిందువులకు వ్యతిరేకంగా రెచ్చగొట్టజూస్తున్నారు. వీరి వుద్దేశము నిజంగా ముస్లింకూలీలకు సహాయం చేయుటకాదు. కూలీలను మతోన్మాద నినాదాలతో మోసగించి, జాగీరుదారుల పెట్టుబడిదారుల దేశ ముఖ్ దేశపాండ్లతో కలిసియున్న యీ నాయకత్వం తమ స్వలాభానికై కార్మికులనుపయోగించి కార్మికసంఘాలను [illegible] ప్రయత్నించుచున్నది. [illegible] కులగురించి ఇంతకుముందుగా యిలాగ చెప్పలసినవున్నది. కావున కార్మికులు చాలా జాగ్రత్తగా యీ నాయకుల నినాదాలను పరిశీలించాలి. మతకలహాలొచ్చినచో నిజంగా [illegible] నష్టపడేదీ కార్మికులే.

ప్రభుత్వం యీ సంఘటనల గురించి నిష్పాక్షికమైన విచారణచేసి యీ అమానుష చర్యలకు బాధ్యులగువారిని కఠినంగా శిక్షించవలయునని కోరుచున్నాను.

నైజాంలో జరిగే దురంతాలన్నిటిపైన విచారణ జరగాలి

విచారణకమిటీలో ప్రజానాయకులకు స్త్రీలకు స్థానం వుండాలి

శ్రీ రావి నారాయణరెడ్డిగారి ప్రకటన

హైదరాబాదు, ఆగస్టు 21

అసోసియేటెడ్ ప్రెస్ వార్తనుబట్టి, ఆకునూరు, మాచిరెడ్డి పల్లెలలో జరిగిన పోలీసు దౌర్జన్యాల విచారణకై ప్రభుత్వము ఒక విచారణకమిటీని యేర్పాటు చేయనున్నది అని తెలుస్తోంది.

ప్రభుత్వం ఆలస్యంగానైనా కదలినందుకు నాకు సంతోషం. కాని యీ కమిటీ ప్రజా విశ్వాసాన్ని చూరగొనవలయునన్న వాస్తవిక సంఘటనలను ప్రబలముందుకు తీయవలయునన్న ఏ కొందరి వ్యక్తులనో కమిటీలో చేర్చి, దానికి నిష్పాక్షిక ప్రజావిచారణ కమిటీయని పేరుపెట్టుట పరిపోదు. ఈ విచారణకమిటీలో ప్రజాజీవితముతో సంబంధముండి, ప్రజావిశ్వాసాన్ని చూరగొన్న వ్యక్తులకు స్థానముండాలి. మహిళా సంస్థల ప్రతినిధులు కూడా ఇందులో చేర్చుకోవాలి.

సంస్థానములోని వివిధ ప్రదేశాలలో పోలీసులచేత జరుపబడిన దౌర్జన్యపర్వం పరంలో ఆకునూరు, మాచిరెడ్డిపల్లెలలో దౌర్జన్యాలు కేవలం ఒకభాగము మాత్రమే అనికూడా నేను ప్రజలదృష్టికి తేగోరుచున్నాను.

నల్లగొండ స్థానికములో ఆంధ్రమహాసభ కార్యకర్తలను కొట్టుట అతినీచంగా ప్రవర్తించుట జనగామ తాలూకాలో ప్రజా సేవకులపై అమానుష దౌర్జన్యాలు జరుపుట సభ్యతకలవారెవరూ ఉచ్చరించరాని పనులు జరుపుట కూడా వీటిలో గలవు. ఆంధ్రమహాసభ కార్యకర్తలకు వ్యతిరేకముగా విసునూరు రామచంద్రారెడ్డి దేశముఖు రౌడీల వీరపూరిత దౌర్జన్యానికి పోలీసుల బహిరంగ సహకారము — యీ రౌడీల దౌర్జన్యాలు యింకా ఎంతవరకు పెచ్చుపెరిగినవి అంటే కొనకు కడవెండిలో శాంతిపూరిత ప్రజలపైకూడా రౌడీలు సహించరానంతగా తుపాకులు కాల్చారు. తత్ఫలితముగా కొమరయ్య యనే యువకుని మరణం, 7 గురికి గాయాలు, ఖమ్మంమెట్టులో 500 రైతుల శాంతిపూరిత సమూహముపై పోలీసులలాఠీచార్జీ, చందనవల్లి కాకర్లలలో పోలీసుల దుర్నిరపరివర్తన ఇన్నిటి విచారణగూడా యీ ఉద్దేశింపబడిన విచారణకమిటీద్వారా జరగాలి. నింద్యులకు కఠినశిక్షలు విధించాలి.

ఇతర సంస్థలుకూడా ఈ సమస్యను గమనించి, పోలీసుల ఈ దౌర్జన్య చర్యలన్నింటిపై విచారణ జరుపుటకు, నేరస్థులకు శిక్షలు విధించు ఆవశ్యకాన్ని ప్రభుత్వము గుర్తించేటట్లు ఒత్తిడితేగలవని నే నాశిస్తున్నాను.

కొమరయ్యను చంపినవారి నింకా అరెస్టుచేయలేదు

హైదరాబాదు, ఆగస్టు 15

విసునూరు రామచంద్రారెడ్డి గుండాల తుపాకిగుండ్లకు గురియై ఆంధ్రమహాసభ కార్యకర్త శ్రీ కొమరయ్య చంపబడి, ఇతర ఏడుగురు సభ్యులు గాయపడి జరువారములు గడచినవి. కాని పోలీసులు ఇంతవరకు ఏవిధమయినచర్యా తీసుకోలేదు. నేటివరకు హంతకులు అరెస్టు చేయబడలేదు.

ఆంధ్రమహాసభ కార్యకర్తలపై అన్ని విధములయినతప్పుడు నేరాలనుమోపి అరెస్టు చేయుటలో పోలీసులు ఎంత చురుకుదనము చూపుచున్నారో ఈ రోజులలో ప్రజలకు బాగుగా తెలును. కాని దేశముఖు గుండా ఒక ప్రజా సేవకుని చంపినప్పుడు నెలకంటె ఎక్కువకాలపు విచారణకోగూడా హంతకులను అరెస్టుచేయుటకు తగినంత సాక్ష్యము పోలీసులకు దొరకలేదు.

ప్రభుత్వ ప్రకటనలో విచారణ ఇంకను జరుపుచున్నట్లున్నది. కాని కడవెండి ప్రజలంతా సాక్ష్యమిచ్చుటకు సిద్ధముగావున్నను హంతకులజాడ ఎట్లుతెలియదో తోచుటలేదు. విసునూరు దేశముఖు వలుకుబడికిలోనై పోలీసులు కడవెండి ప్రజలను నిరుత్సాహపరచి అరెస్టు చేయుటకు కోరి ఆలస్యం చేయుచున్నారు.

సోవియట్ రంగస్థలంలో నటులూ, ప్రేక్షకులూ

సోవియట్ యూనియన్‌లో థియేటర్ (నాటకశాల) ను చూడగానే ఎటువంటి ప్రేక్షకుడైనా నవీ విచిత్రమైన అనుభూతిని పొందుతాడు. సామాన్యంగా ప్రదర్శనం ఏడున్నర గంటలకు ప్రారంభిస్తారు. పెంద లాడే ఇంటికిపోవటానికి వీలుగావుంటుందని కాదు అట్లా ప్రారంభించటం. రాత్రి పని కొంటున్నరు. అ పైననేగాని ప్రేక్షకులు నాటకశాలకు వదిలిరారు. అది ప్రేక్షకునకు చక్కనిసమయము. అందువేత ప్రేక్షకులు నాలుగైదు గంటలు థియేటరులో కాలం గడపటానికి వుత్సాహం చూపిస్తారు. థియేటరులో మంచి ఆనందమును పొందగలమని ప్రతిసోవియట్ పౌరునికి తెలుసును. నాటకాలు సామాన్యంగా నాలుగు అంకాలు కలిగివుంటవి. ప్రతిఅంకానికిమధ్య విరామ సమయం ముక్కవవుంటుంది. మూడున్నర, నాలుగు గంటలవరకు కాలక్షేపం చెయ్యటం కోసమే అది వుద్దేశించబడింది.

థియేటర్‌లో ప్రశాంతవాతావరణం

థియేటరుమొక్క ప్రాంగణాలు అందంగా ...

థియేటరుకు ప్రజలు పెద్ద పెద్ద సమూహాలుగా వస్తారు. లోనికి మాత్రం క్రమంలో ప్రశాంతంగా వెడతారు. చాల థియేటరులకు వారిలో ఒక గది వుంటుంది దానిని క్లోక్ రూమ్‌అంటారు అక్కడాకానునివివుంటాయి. థియేటరులోనికి కోట్లు తొడుగుకొని వెళ్ళే వారిని అని వారికోట్లనుతీని జాగ్రత్తచేస్తారు. కోట్లు తొడుగుకొని హాలులోనికి వెళ్ళటం అసంభవం.

అది క్రొత్త ప్రదర్శనంఅయినా, అంతకు ముందు కొన్ని వందలసార్లు ఆడివున్నా, అదే ప్రశాంతవాతావరణం; అదే నాగరికత. అదే మర్యాద. ప్రజలుప్రవాహంలాగా ...

ఎరిక్ కాపన్

హాలులోనే ప్రత్యేక ప్రదర్శనశాలలు వుంటవి. అందులో ఆ వృత్తి ఆటకు సంబంధించిన బొమ్మలుంటవి. థియేటరు యొక్క పూర్వచరిత్రను నిరూపించటానికి పెద్ద పెద్ద ప్రకటనలు ఫోటోలు వుంటవి. వెనుక చూపింపబడిన ప్రదర్శనాలయొక్క సెట్టింగులు చక్కగా అలంకరింపబడి వుంటవి.

ఈ విరామ సమయంలో ప్రేక్షకులు ఇద్దరిద్దరుగా ముగ్గురుముగ్గురుగా కూడి ప్రక్రింపకూ పచార్లుచేసుకుంటూ, నవ్వుకుంటూ, పరిహాసాలాడుకుంటూ వుంటారు. చాల మంది ప్రదర్శనాన్నిగూర్చి సునిశితంగా చర్చించుకుంటారు. ప్రేక్షకులు ప్రదర్శనములోని గంభీరమైన విషయాలనుగూర్చి లోతుగా చర్చించుకున్నప్పటికీ వారు అంత పొయ్యేమనుకోరు. దానినుండే ఆనందాన్ని పొందుతారు.

అనువాదం: తాడినేని వెంకటరావు.

పాలికాపు

(5 వ పేజీ తరువాయి)

మిశ్రమజాతులు - వాటి అభివృద్ధి

(9 వ పేజీ తరువాయి)

విరామసమయం

సామ్రాజ్యవాద వ్యతిరేకపోరాటంలో కమ్యూనిస్టు ఉద్యమమే అగ్రగామి

తొంభైఏడుదేళ్ళ క్రితం కారల్ మార్కు స్థాపించిన కమ్యూనిస్టు ఉద్యమం నేడు బలవత్తరమైన ఒక శక్తిగా అభివృద్ధి పొందింది. ప్రతి దేశంలోనూ నిరంకుశ పాలకవర్గాలవిధి గడగడ లాడిస్తోంది. దీని వల్ల వారికిగల ద్వేషం ఇంతంతకాదు. కాని, దీని అభివృద్ధిని అడ్డగించడం ఈ నాడెవ్వరి తరమూ కాదు.

పెట్టుబడిదారీ పాలకవర్గాల ఈ వైఖరికి కారణమేమిటి? అన్యాయాలకు పుట్టినిల్లయిన పెట్టుబడిదారీ సామాజిక వ్యవస్థ క్రిక్కి, రోత పుడుతోంది. దానికి కాలదోషం పట్టి పోయింది. మానవజాతి పురోగమనానికిది ప్రతిబంధకంగా వుంది. దీనిని నిర్మూలించా ...

అను చేకూర్పుగల మార్గాన్ని ప్రపంచాని కంతటికి చూపింది.

చైనా కమ్యూనిస్టులు చూపుతున్న ఆదర్శం

సోవియటు కమ్యూనిస్టుపార్టీ తరువాత స్థానం, 30 లక్షల సభ్యత్వం గల చైనా కమ్యూనిస్టుపార్టీది. కొమింటాంగు ప్రభుత్వం ఆయుధాలు సప్లయిచేయకుండా, నానా ఆటంకాలు కలిగించినప్పటికీ, స్వయం కృషితో, జపాను ఫాసిస్టుల బారినుండి 14 కోట్ల ప్రజలను విముక్తి పరచిందీపార్టీ, ఆ ప్రజల విశ్వాసాన్ని, ప్రేమనుచూరగొంది. ఆ సహకారంతో వారు నిర్మించుకున్న ...

పోషరిస్టు వ్యవస్థవైపు పెద్ద ముందడుగు వేశాయి.

జకొస్లోవేకియా ప్రధాని కమ్యూనిస్టు గోట్వాల్డు. కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వం 13 లక్షలు, కమ్యూనిస్టు అధికారపత్రిక 'రూడి ప్రావో' ఏడులక్షల ప్రతులు ఖర్చవు తుంది.

యుగోస్లావియా ప్రధాని మార్షల్ టిటో కమ్యూనిస్టు. అల్బేనియా ప్రధాని కమ్యూనిస్టు అన్వర్ హోడ్జా.

బాల్కన్ దేశాలన్నిటిలోను బలమైన కమ్యూనిస్టుపార్టీలు దినదినాభివృద్ధి పొందుతున్నాయి. ప్రభుత్వ నిర్వహణలో ప్రధాన పాత్రను వహించాయి.

ఇండో చైనా

ఆసియాలో యుద్ధంముగియగానే ప్రజలు ...

...రెండవ స్థానం వచ్చినా, బిల్లాలంలోను శక్తిలోను దానిదే అగ్రస్థానమని అందరూ గుర్తిస్తున్నారు. ఫ్రెంచి కార్మిక వర్గమంతా పూర్తిగా దాని నాయకత్వం క్రిందనే వుంది. ఫ్రెంచి ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు సభ్యత్వం 60 లక్షలు.

పారిస్ కమ్యూనిస్టు దినపత్రిక 'లాహ్యూమనైటీ' 6 లక్షలు అచ్చవుతూంది. మిగతా రాష్ట్రాల్లో 13 కమ్యూనిస్టు దిన పత్రికలున్నాయి. మొత్తం 30 లక్షల ప్రతులు అచ్చవుతున్నాయి.

1939 లో నాజీ హిట్లరుకు దాసోహం అని ఒళ్ళప్పగించిన ఫ్రెంచి ప్రభుత్వం కమ్యూనిస్టుపార్టీని నిషేధించింది. ఆ తరువాత నాజీ నియంతలు ఫ్రాన్సును పాదాక్రాంతంచేశాయి. కాని, ఫ్రెంచి ప్రజలు లొంగలేదు. అద్భుత ధైర్యసాహసాలతో స్వాతంత్ర్య పోరాటం సాగిస్తూనేవచ్చారు. ఆ పోరాటంలో నాయకత్వం వహించింది కమ్యూనిస్టుపార్టీ.

ఈనాడు ఫ్రాన్సులో అభివృద్ధి నిరోధక శక్తులు తిరిగి తమ జెండా ఎగిరించడానికి ప్రయత్నిస్తున్నాయి. కమ్యూనిస్టు పార్టీని ప్రధానమైన శత్రువుగా గణిస్తున్నాయి. అందరూ ఏకమై దానిమీద దాడిసాగిస్తున్నారు.

ఇటలీలో

యూరపులో ముందడుగు

బాల్కన్ దేశాలలో

పడమటి యూరప్‌లో

ప్రజా విశ్వాసాన్ని చూరగొని, రోజురోజుకు బలపడుతున్నాయి.

ఫ్రాన్సులో కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వం 13 లక్షలు. మొన్నటి ఎన్నికల్లో దానికి ...

గ్రీసులోను, స్పెయిన్‌లోను కమ్యూనిస్టు పార్టీలు ఫాసిస్టు పాలకవర్గాల నెదిరించి పోరాటం సాగిస్తున్నాయి.

(మిగతా 10 వ పేజీలో)

వివిధ దేశాల్లో పార్టీ బలం

	యుద్ధానికి పూర్వం	నేడు
సోవియట్ యూనియన్	30 లక్షలు	60 లక్షలు
చైనా	—	30 లక్షలు
ఇటలీ	నిషిద్ధం	20 లక్షలు
జర్మనీ	3 లక్షల 50 వేలు (1933)	15 లక్షలు
ఫ్రాన్సు	3 లక్షల 50 వేలు	13 లక్షలు
జకొస్లవేకియా	70 వేలు	12 లక్షల 50 వేలు
హంగరీ	నిషిద్ధం	తెలియదు
రుమేనియా	,,	6 లక్షలు
బల్గేరియా	,,	4 లక్షల 80 వేలు
గ్రీసు	,,	4 లక్షలు
పోలెండు	,,	2 లక్షల 50 వేలు
ఆస్ట్రియా	13 వేలు	1 లక్ష 30 వేలు
డెన్మార్కు, హాలెండు, నార్వే, ఫిన్లండు, బెల్జియం మొత్తం	31 వేలు	2 లక్షల 73 వేలు
ఇంగ్లండు	15 వేలు	60 వేలు
అమెరికా	తెలియదు	50 వేలు
ఇండియా	15 వందలు	50 వేలు
మొత్తం	38 లక్షల 30 వేల 5 వందలు	1 కోటి 78 లక్షల 33 వేలు

దక్షిణ అమెరికా, స్పెయిన్, జపాన్, ఇండోనేషియా మొదలైన దేశాలనుకూడా కలుపుకుంటే సభ్యత్వం సుమారు 2 కోట్లు అవుతుంది.

గ్రీసులో రాచరిక ఫాసిస్టు పరిపాలన

స్పెయిన్‌లో జర్మనీ ఇటలీలు చేసినపనినే బ్రిటన్ నేడు గ్రీసులో చేస్తోంది

పాట్ స్లోన్

గ్రీసులోని ప్రస్తుత పరిస్థితి, 1936 లో మెటాక్సస్ నియంతృత్వం చలాయించిన రోజులను జ్ఞప్తికి తెస్తోంది. ఫాసిజంపై యుద్ధం జరిపి విజయం పొందనేలేదా అనిపిస్తుంది, ఇక్కడి పరిస్థితులు చూస్తే. క్రిమియాలో జరిగిన అగ్రరాజ్య సమావేశంలో, గ్రీకు ప్రజలకు ఇతర యూరోపియన్ ప్రజలకు నాజీఫాసిస్టు అవశేషశక్తులను నాశనంచేయడంలో తోడ్పడతానని, బ్రిటన్ వాగ్దానంచేసింది. కాని నేడు గ్రీసులో ప్రభుత్వాధికారులు ప్రజాతంత్ర హక్కులన్నిటినీ నామరూపాలు లేకుండా చేస్తున్నారు. అందుకు బ్రిటన్ తోడ్పడుతోంది.

★

గ్రీసులో నేడు జరుగుతున్న హింసాకాండ, నియంతృత్వమూ స్పెయిన్‌లోతప్ప మరి ఏయితర యూరోపు దేశంలోనూ జరగ లేదు. కాని యీహింసా దౌర్జన్యాలవల్ల ప్రజలకు ఎంత విశ్వాసం ఏర్పడిందంటే, ప్రజలు అన్నిపార్టీలతో గలసిన "సుహృద్భావసంఘాలు" ఏర్పరచసాగారు. గ్రామాలలో దౌర్జన్యాలను అపడానికి పౌరసత్వ హక్కులను రక్షించడానికి, అతివాదులూ మితవాదులూ కలిసి ఈసంఘాలను ఏర్పరచు తున్నారు.

నియంతృత్వం

మార్చి 31 న జరిగిన ఎన్నికల తతంగ ఫలితంగా, గ్రీకుపార్లమెంటులో పాప్యులిస్టు (రాచరికవాద ఫాసిస్టుల) పార్టీదే మెజారిటీ అయింది. మొత్తంవోట్లలో మూడవ వంతు మాత్రమే ఈ పార్టీకివచ్చినవి. (అతివాదులు ఎన్నికలను బహిష్కరించారు. 22 ఏండ్లు దాటిన పురుషులకు మాత్రమే వోటింగ్ హక్కువుంది) అందుచే వోట్లన్నీ సక్రమంగావచ్చినవే అనుకొన్నా మూడవ వంతు పురుషజనాభాయే ప్రస్తుతప్రభుత్వాన్ని సపోర్టుచేస్తుందని అనవచ్చు.

గ్రీకు శాసనసభ, ఇప్పుడు తన సమావేశాన్ని వాయిదా వేసింది. తన శాసనసభ హక్కులన్నిటినీ ప్రభుత్వానికీ, మరి 50 మంది శాసన సభ్యులకూ ఇచ్చింది. ఈ 50 మందిలో పూర్తిగా రాచరికవాదులదే మెజారిటీ. రాచరికసమస్యపై ప్లెబిసైట్ (ప్రజాభిప్రాయం) తీసుకునే రోజు (సెప్టెంబరు 1) ఒక నెల ముందూ, అతర్వాత ఒక నెలా, ప్రభుత్వం శాసనసభతో నిమిత్తం లేకుండా పరిపాలించుతుంది. శాసనసభ సమావేశం కాదు.

గ్రీకు ప్రధాని సాల్డారిస్, 100 కి 70 మంది రాజుకొవాలని వోటుచేస్తారని జోస్యం చెబుతున్నారు. ఇలా 100 కి 70 వోట్లు వచ్చినట్లు ప్రపంచానికి చూపాలంటే గ్రీకు ప్రభుత్వం ఇంకెన్ని నిర్బంధ చర్యలకు పూనుకుంటుందో మనం వూహించవచ్చు.

మేనెలలో గ్రీకు శాసనసభ ఇదివరకు మెటాక్సస్ నియంత ప్రవేశపెట్టిన కొన్ని చట్టాలను ప్యాస్‌చేసింది. వాటి ప్రకారం, పౌరులను లనదేశంలోని దీవులకు పంపవచ్చు. అలా ప్రవాస శిక్ష అప్పీల్ చేసుకునే హక్కు ఉండ.

జూన్‌నెలలో, 'అసాధారణ పరిస్థితులకు' ఎదుర్కొనడానికంటూ ఒకచట్టాన్ని శాసనసభ ఆమోదించింది. దీనిప్రకారం సమ్మెలు నిషేధింపబడ్డాయి. ఇంటింటా సోదాలుచేసే హక్కుప్రభుత్వానికి ఉంటుంది. కర్ఫ్యూ ఉత్తరువులు జారీ చేయవచ్చు. ఏదైనా నేరాన్ని "రెచ్చగొట్టారనే" నెపం మీద మరణశిక్ష విధించవచ్చు. విచారణ లేకుండా నిర్బంధించినవారిని కాలపరిమితి లేకుండా జైళ్ళలో ఉంచవచ్చు. (ఈ చట్టం రాకముందే, దీనిని ఆచరణలో ప్రభుత్వం పెట్టింది) ఈ చట్టం క్రింద అప్పుడే, 17 మందికి మరణశిక్ష విధించబడింది. ఒకప్రక్క ప్రజాతంత్ర వాదులకు ఇలాంటి దారుణశిక్షలు విధించుతూనే, నాజీల కీలుబొమ్మలుగా ప్రవర్తించిన వారిని అనేకమందిని ప్రభుత్వం విడుదల చేసింది.

గ్రీకు శాసనసభ సమావేశం కాని ఈ రెండునెలల్లో, ప్రభుత్వం రెండు చట్టాలను చేయడానికి శాసనసభ ఇదివరలో అంగీకరించింది. ఒకటి నాజీలకు కీలుబొమ్మలుగా ఉండినవారిని, కోర్టులలో విచారణలుపూర్తిగాక ముందే విడుదలచేయడం. వారినుండి లాక్కొన్న ఆస్తిని ఇచ్చివేయడం. (కోర్టులలో తర్వాత విచారణ జరుగుతాయి.) రెండవ చట్టం సివిల్ ఉద్యోగులను 'శుద్ధి' చేయడానికి హక్కు ఇస్తుంది. అంటే తమకు అనుకూలం కానివారిని ప్రభుత్వం తొలగించడానికి వీలుపడుతుంది.

అరెస్టులు, వందలాది ప్రజలను ఇతర ప్రదేశాలకు ప్రవాసం పంపడం, రైతులపై సైనిక చర్యలు మార్చి నెలనుండి క్రమక్రమముగా పెరుగసాగాయి. మెటాక్సస్ నియంతృత్వ కాలంలో చేసినట్లుగానే, కార్మిక సంఘాలను అణచివేయడానికి, ప్రభుత్వం అవన్నీ కార్మిక మంత్రి చెప్పు చేతల్లో వుండా లన్నది. కాని యిది 1946 వ సంవత్సరం, మెటాక్సస్ రోజులు చెల్లిన 1936 కాదు. ప్రపంచ ట్రేడ్‌యూనియన్ల ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు ఏథెన్సు స్వయంగా వచ్చినప్పుడు ఈపరిస్థితిని తెలుసుకున్నాడు. ప్రపంచ ట్రేడ్‌యూనియన్ ఫెడరేషన్ క్రిందవున్న 6 కోట్ల 70 లక్షల కార్మికులు గ్రీకు కార్మికులకు అండగా వుంటారని హామీనిచ్చాడు.

సుహృద్భావసంఘ విధానం

ఎపిరస్ అనే గ్రామంలో, జూన్ 26 వ తేదీన 2 గ్రామాలవారు ఒక ఒడంబడికకు వచ్చి, క్రింది విధంగా ప్రకటించారు.

"కాకిలియా వాస్తవ్యులమైన మేం, గతాన్ని అంతా మరచిపోతామని, ఈ నాటి నుండి ఇతర గ్రామప్రజలను మా సోదర ప్రజలుగా చూసుకొంటామని, వాగ్దానంచేస్తున్నాం. రాజకీయ అభిప్రాయాలకుగాను నిర్బంధాలకు, అవమానాలకు గురికాబడుతున్న సోదర ప్రజలను అన్ని విధాలా కాపాడతామని సహాయపడతామని వాగ్దానం చేస్తున్నాం. ప్రతివాడూ తనకిష్టంవచ్చిన రాజకీయ అభిప్రాయాలనుకల్గి ఉండటానికిహక్కువుంది."

ఈ ఒడంబడికపైన, రాచరిక పక్షం మొదలుకొని, కమ్యూనిస్టు పార్టీవరకుగల వివిధపార్టీల ప్రతినిధులు సంతకాలుచేశారు. రాచరికపక్ష నాయకులనుకూడా వ్యతిరేకించి వారి అనుచరులు ఈ ఒడంబడికపై సంతకాలు చేశారంటే, ప్రభుత్వదౌర్జన్యాలు ఎంత మితిమీరిపోయాయో తెలుస్తుంది. ప్రభుత్వం "కమ్యూనిస్టు"లనేవంకతోనో, "మాసిడోనియా రాష్ట్రీ స్వపరిపాలన" ఉద్యమం సాగించుతున్నారనో, హింసాకాండసాగించుతోంది. కాని ప్రభుత్వ పక్షంలోని సాధారణ సభ్యులూ ప్రజలూ, ఈదమననీతిని సపోర్టు చేయడంలేదు. శాంతి స్వాతంత్ర్యాలకై సంయుక్త ఉద్యమాన్ని లేవదీస్తున్నారు. ఇలాంటి "సుహృద్భావ" సంఘ ఉద్యమం గ్రీసు అంతటా ప్రాకుతోంది. గ్రీకురీజెంటూ, మతగురువూ, నామకః అయినా, ఈ ఉద్యమాన్ని బలపరచక తప్పింది కాదు. ఆచరణలో వీరెంతవరకువస్తారోచూడవలసియుంటుంది. సుహృద్భావం ద్వారా అంతరంగిక శాంతిని తిరిగి నెలకొల్పాలనే ఉద్యమాన్ని, ప్రజాస్వామ్యిక (రిపబ్లికన్) పార్టీలూ మతాలూ బలపరుచుతున్నాయి. ఒక్క ప్రభుత్వమూ, కరుడుగట్టిన రాచరికపక్షంవారూ మాత్రం హింసాదౌర్జన్యాలమీదనే తమ ఆశలను పెట్టుకొన్నారు. అమానుష హింసాకాండవైననే, తమకు రాచరిక సమస్యపై ప్లెబిసైట్‌లో విజయం లభించుతుందని ఆశించుతున్నారు. సైన్యాలకు సైన్యాలు, విమానాలు, టాంకులు — ధేస్సలీ, మాసిడోనియాలకు పంపబడ్డాయంటే, అవి అన్నీ 'కమ్యూనిజాన్ని' మాత్రమే అణచడానికికాదు. గ్రామాలలో శాంతిని నిలబెట్టడానికి 'సుహృద్భావ ఒడంబడిక'పై సంతకాలు చేయ సాహసించిన ప్రజలను అణచడానికి కూడా ఇవన్నీ పంపబడుతున్నాయి.

బ్రిటన్ బాధ్యత

నాజీ కీలుబొమ్మలకు అనుకూలుడూ, ఫాసిస్టు సెక్యూరిటీ బెటాలియన్లను నాజీ దురాక్రమణకాలంలో తయారుచేసిన మహానుభావుడూ అయిన - జనరల్ గోనటాస్ (ఉపప్రధాని) - ప్రజలపై తమ ప్రభుత్వం చేసే సైనిక చర్యలకు బ్రిటిష్ సహాయం ఉందని బాహాటంగా చాటాడు. మధ్యధరా సముద్ర రంగంలో కమాండర్ - ఇన్ - చీఫ్ అయిన జనరల్ డెమ్సీ, గ్రీసుకువచ్చిన సందర్భాన్ని గురించి చెపుతూ ఉపప్రధాని ఇలాఅన్నాడు.

"గ్రీసులో శాంతి భద్రతల నెలకొల్పడానికి సైనికులు తోడ్పాటు కలుగజేసుకోవలసిన అవసరాన్ని డెమ్సీ గుర్తించాడు."

రాచరిక సమస్యపై ఎన్నికలు (ప్లెబిసైట్) సెప్టెంబరు 1 వ తేదీన జరుగుతాయి. ఆనాటికి పౌర ఉద్యోగులలో తమ కనుకూలంగాని వారందరినీ తొలగించివేయాలని. ప్రజాస్వామిక ఉద్యమాన్ని అణచివేయాలని ప్రభుత్వం తలంపు.

ఈఆశయంతోనే, రైతాంగంపై ఆయుధాలతోబడి దౌర్జన్యం గావించుతోంది. కార్మిక సంఘాలపై పోలీసు దురాగతాలు హెచ్చుతున్నాయి. గ్రీకులోని నేటి ఘటనలు, ప్రపంచ కార్మికులలో క్రోధాన్ని రేకెత్తించుతున్నాయి. గ్రీసు బ్రిటిష్ ఆక్రమితదేశం గనుక, అక్కడ జరిగే ఘటనలన్నిటికీ బ్రిటిష్ ప్రజలే బాధ్యత వహించవలసియుంటుంది. గ్రీసు, తూర్పు యూరప్‌లో మరొక స్పెయిన్ కాకూడదు. 1936 లో స్పెయిన్‌లో, జర్మనీ ఇటలీలు వహించిన పాత్రనే నేడు బ్రిటన్ వహించకుండా బ్రిటిష్ ప్రజలు కాపాడాలి.

(17—8—46 "వరల్డు న్యూస్ అండ్ వ్యూస్"నుండి)

భద్రతాసంఘంలో గ్రీసుపై ఫిర్యాదు

గ్రీకు పరిస్థితులపై భద్రతాసంఘం వెంటనే పర్యాలోచించవలెనని కోరుతూ, యుక్రైన్ ప్రభుత్వం మిత్రరాజ్య సమితికి విజ్ఞప్తిచేసింది.

ప్రస్తుత గ్రీసుప్రభుత్వం బాల్కన్‌దేశాలలో శాంతిభద్రతలకు భంగకరంగా ప్రవర్తించుతున్నదని, శాంతిసమావేశంలో యుక్రైన్ ప్రతినిధి తెలిపిన విషయాలను, ఈ విజ్ఞప్తిలో తెలియజేసింది.

మాన్విలిస్కీ ఉపన్యాసం

యుక్రైన్ ప్రతినిధి మాన్విలిస్కీ శాంతి సమావేశంలో మాట్లాడుతూ, గ్రీకు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించాడు.

"ప్రస్తుత గ్రీకు ప్రభుత్వం అభివృద్ధి నిరోధక విధానాన్ని అనుసరించుతోంది. ఫాసిస్టు పోకడలను పోతోంది సెప్టెంబర్ 1 వ తేదీన రాచరిక సమస్యపై ప్లెబిసైట్ (ఎన్నికలు) జరుగనున్నాయి. ఎన్నికలు ప్రజాతంత్ర పద్ధతులపై జరుగవన్నది స్పష్టమయింది,"

24 వ తేదీన పారిస్ పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ ఆయన ఇలా అన్నాడు.

"ప్రస్తుత గ్రీకు ప్రభుత్వం బాధ్యతారహితంగా ప్రవర్తించుతోంది. బాల్కన్ దేశాల శాంతిని భంగపరిచే పరిస్థితి గ్రీకు ప్రభుత్వ విధానంవల్ల ఏర్పడుతోంది. గ్రీకు ప్రభుత్వ అధికారుల ప్రేరేపణవల్ల, సైనికులు అల్బేనియా సరిహద్దులో అనేక దురంతాలుచేసి రెచ్చగొడుతున్నారు.

"మాసిడోనియా, థ్రేస్, ఎపిరస్‌లలోని మైనారిటీ జాతులను గ్రీసు ప్రభుత్వం క్రూరంగా అణచి వేస్తోంది. సంపూర్ణంగా ఆహుతికాకుండా రక్షించుకొనేందుకుగాను, వారు పొరుగునున్న దేశాలకు పోయి తలదాచుకోవలసివస్తుంది.

"గ్రీసులో బ్రిటిషు సేనలుండటంవల్ల, బ్రిటను ప్రతినిధులుండటంవల్ల, బాల్కన్లలో ఈ అపాయకరమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. బ్రిటిషు ప్రతినిధులూ సేనలూ, రాచరికపక్షంవహించి గ్రీకు వ్యవహారాలలో కలుగజేసుకొంటున్నాయి."

బ్రిటిష్ సేనలు గ్రీసునుండి కదలవు

మాస్కో రేడియో వ్యాఖ్య

ఏథెన్సు, ఆగస్టు 27

రాచరిక సమస్యపై ఎన్నికల తతంగం గ్రీసులో జరగబోతున్నది. దానికి తమ పరిశీలకులను పంపము అని బ్రిటన్ అమెరికాలన్నాయి. దానిపై మాస్కో రేడియో ఇలా వ్యాఖ్యానించింది:

"బ్రిటిషు పరిశీలకులు లేకపోవచ్చు. కాని బ్రిటిష్ టాంకులు మాత్రం గ్రీసులో వుంటాయి. బ్రిటిషు సైనికుల బాయొనెట్ల సంరక్షణతో రేపు సెప్టెంబరు 1 న రాచరికసమస్యపై ప్లెబిసైట్ జరుగుతుంది.

"గ్రీసులో ప్రజాతంత్ర హక్కులను అణచడానికి ప్రభుత్వం ఇది వరకే అనేక చర్యలు తీసుకొంది. దౌర్జన్య హింసలతో గూడిన ఈ ప్రభుత్వంలో, ప్లెబిసైట్ ప్రజాభిప్రాయాన్ని తెలుపదు."

END OF ISSU